ప్రజాశక్తి

Vol. 2, no. 8

(Mar. 3, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 8

(Mar. 3, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-1-6

PRAJASAKTI

Regd. No. M. 4486

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీగాల
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 3-3-43 బెజవాడ | సంచిక 8

★ మన రాజకీయాలు

★ ప్రజాభీష్టానికి ప్రభుత్వం ఎదురీత

మన దేశంలో జాతీయోద్యమాన్ని బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమంగా చేసిన నాయకుడు గాంధీజీ. బ్రిటిషు సామ్రాజ్యవాదం మీద మూడు ప్రజాఉద్యమాలను నడిపి, భారతీయులలో ఎక్కువ రాజకీయ చైతన్యాన్ని కలిగించినవాడు గాంధీజీ. అట్టి గాంధీజీ తనను పోషిస్తు ఏజంటు అని, మిత్రరాజ్య ప్రజల విజయాన్ని తాను కోరడం లేదని, సామ్రాజ్యవాదులు సాగిస్తూ వచ్చిన అబద్ధపు ప్రచారాన్ని ఎదుర్కోడానికి ఉపవాసం ప్రారంభించారు. అత్యధిక సంఖ్యాక ప్రజల కతడు నాయకుడు. తమ నాయకుని ప్రాణాలను కాపాడడానికి యావద్భారత దేశంలోను ప్రజలు ఐక్యతతో గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానాలు, ప్రకటనలు గావించారు. టెలిగ్రాములు, కేబుల్సు పంపించారు. సభలు జరిపారు. ఉపవాసాలు చేశారు. ప్రార్థనలు సల్పారు. ముస్లింలీగ్ నాయకత్వం ఈ ఆందోళనలో పాల్గొనక పోయినప్పటికి, అనేకమంది లీగు సభ్యులు, ముస్లిం ప్రజాసామాన్యం, ఈ సమస్యపై ప్రదర్శించినంత ఐక్యత మరే సమస్యపైన ప్రదర్శించియుండలేదు. ఢిల్లీలో సమావేశమైన సర్వపక్ష సమావేశం రాజకీయాలతో ప్రసక్తిలేకుండా గాంధీజీ విడుదలకై ప్రయత్నించుతుందని ఉద్దేశించబడినప్పటికి, సభావేదికపై ఉపన్యసించిన ప్రతి ఉపన్యాసకుడు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించారు. లక్నో విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్లు, కలకత్తా విశ్వవిద్యాలయపు సిండికేట్ సభ, ఆంధ్రవిశ్వవిద్యాలయపు ప్రొఫెసర్లు - విద్యార్థులు గాంధీజీని వెంటనే విడుదల చేయవలసిందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తీర్మానాలు గావించారు. బెంగాల్ హిందూమహాసభ, అఖిల భారత సిక్కు మహాసభ, అఖిలభారత పత్రికా రచయితల సంఘం, భారత వాణిజ్యసంఘం, మొదలైన సంస్థలు గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానాలు పంపించాయి. రైతు - కార్మిక - విద్యార్థి సంస్థలు దేశమంతట తీవ్రమైన ఆందోళన సాగించారు.

ముస్లిం ప్రజల ఆదుర్దా

సంయుక్త పరగణాలలో ప్రముఖ ముస్లిం నాయకుడును, శాసన సభ సభ్యుడును, అయిన ఖాన్ బహద్దూర్ లారీ యీ క్రింది విధంగా ఒక ప్రకటన గావించారు "మహమ్మదీయుల జాతీయ వాంఛను గాంధీజీ ఏవిధంగాను తోసివేయజాలడు. అది అంత బలహీనమైనది కాదు. పైగా అందరం కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, గాంధీజీని విడుదల చేయించగల్గితే హిందూ - ముస్లిం సమస్యను పరిష్కరించడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది." సింధు రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యుడైన మహమ్మద్ గజ్దార్ గాంధీజీని ఎట్టి షరతులు లేకుండా విడుదల చేయాలని కోరాడు. కరాచీ ముస్లిం కార్మిక నాయకులు జిన్నాను గాంధీజీ విడుదలకై కృషి చేయవలసిందని హెచ్చరిస్తూ జాబు వ్రాశారు. బెంగాల్ ముస్లింలీగ్ నాయకుడైన నూర్ మహమ్మద్ మహాత్ముని ఆరోగ్యాన్ని గురించి ఆందోళన పడుతూ ఎసెంబ్లీ సమావేశంలో ఉపన్యసించాడు. అఖిల భారత బెలూచి ప్రజల సంఘకార్యదర్శిగా ఉన్నవారును, ముస్లింలీగు సభ్యుడును, ఐన మహమ్మద్ మారీ బలూచ్ జిన్నాకు యీ క్రింది టెలిగ్రాం ఇచ్చాడు. "గాంధీజీ ప్రాణాలు కాపాడబడకపోతే, ఇండియా అంతటికి పెద్ద దెబ్బ. కాబట్టి మీరు తక్షణమే కలగజేసుకొని, ఆయన ప్రాణాలను కాపాడాలి." అస్సాం రాష్ట్ర ముస్లిం సంఘము గాంధీజీ విడుదలను కోరుతూ ప్రభుత్వానికొక తీర్మానం పంపింది. బరంపురంలో మౌల్వీ అబ్దుల్‌గనీ మొదలైన జిల్లా ముస్లింలీగు నాయకులుకలిసి జిన్నాకు టెలిగ్రాం పంపించారు. మన్నార్‌గుడి ముస్లింలీగు కార్యదర్శి నైనా మహమ్మద్ యీ క్రింది ప్రకటన గావించాడు : "మహాత్ముడు లేనిదే హిందూ - మహమ్మదీయ సమస్యను పరిష్కరించగలమనుకోవడంలో అర్థంలేదు. గాంధీజీ యొక్క జీవితాన్ని ప్రమాదావస్థనుండి తప్పించే నిమిత్తం జిన్నా కలుగజేసుకుంటే, జిన్నా పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయబడుతుంది. కాబట్టి గాంధీజీయొక్క ప్రాణాలను కాపాడటానికి ఆతడు వెంటనే ముందుకు రావలసిందని కోరుతున్నాను."

అపూర్వ ఘటనలు

ఇంతేకాదు. ఇండియా ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే గుమాస్తాలంతా గూడా 22 వ తేదీని వైస్రాయి భవనం యెదుట సమావేశమై గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానించారు. ఢిల్లీ జనరల్ హెడ్‌క్వార్టర్సు కార్యాలయంలోని గుమాస్తాలు వైస్రాయికి యీ క్రింది టెలిగ్రాం పంపారు :

"గాంధీజీని ఎట్టి షరతులేకుండా తక్షణమే విడుదల చేయాలని మేము కోరుతున్నాం. అలా చేయడంవల్ల ప్రమాదంతొలగి, యుద్ధకృషి ఎక్కువౌతుంది." మద్రాసు ఇన్‌కంటాక్సు శాఖలో పనిచేసే నాన్‌గెజెటెడ్ స్టాఫ్‌కూడా వైస్రాయికి టెలిగ్రాము పంపారు. కలకత్తా హైకోర్టు జడ్జిగావున్న సి. సి. బిశ్వాస్ ఒక బహిరంగసభలో యీ క్రింది విధంగా ఉపన్యసించాడు: "దేశంకొరకు, మానవ కల్యాణంకొరకు, మహాత్ముని ప్రాణాలు రక్షించబడుగాక ! జ్ఞానం, దాక్షిణ్యం, లోపించిందా అనిపించే వారికి భగవంతుడు ఆ సుగుణాలను ప్రసాదించుగాక !"

సిలోన్ శాసనసభ (స్టేట్‌కౌన్సిల్)లో గాంధీజీ విడుదలను కోరుతూ 37 గురు అనుకూలంగాను, 4 గురు వ్యతిరేకంగాను, వోటుచేశారు అనుకూలంగా వోటుచేసిన వారిలో 6 గురు మంత్రులుకూడా ఉన్నారు.

ఇట్టివి మన జాతీయోద్యమ చరిత్రలో అపూర్వ ఘటనలు.

రాజీనామాల వెనుక

ఇండియన్ ఎక్జిక్యుటివ్ కౌన్సిలర్లయిన అనీ, సర్కార్, మోదీలు గావించిన ప్రకటనలవల్ల గాంధీజీ యెడల ప్రభుత్వ మవలంబిస్తున్న వైఖరియే రాజీనామాలకు కారణమని స్పష్టమవుతుంది. తమ సోదర దేశీయులనుభవించిన బాధలుగాని, దేశంలో తాండవ మాడుతున్న నిర్బంధ విధానంగాని, తుపాకిగుండ్లకు గురియైన వందలాది వ్యక్తుల ప్రాణాలుగాని, కదల్చలేని యీ కౌన్సిలర్ల హృదయాలను గాంధీజీయొక్క ఉపవాసం కదల్చింది. ప్రభుత్వవిధానం దేశాన్ని ఎక్కడకు యీడ్చుకపోతుందో గుర్తించని వీరు యీ నాడు గాంధీజీ ఉపవాసంవల్ల కళ్లు తెరచారు ప్రభుత్వ విధానం యెడల అసంతృప్తి ఉన్న కౌన్సిలర్లు వీరు ముగ్గురేకాదు. సర్. సుల్తాన్ అహమ్మద్, సర్. జోగేంద్రసింగ్‌లు గాంధీ విడుదలను కోరుతూ వోటు చేశారట. దీని అర్థం, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో వున్న భారతీయ సభ్యులలో అధిక సంఖ్యాకులు గాంధీజీ విడుదలను కోరారన్నమాట. కాని, కరుడుకట్టిన కులతత్వవాదులయిన కొందరు నాయకుల వైఖరివల్ల మరో యిద్దరు మెంబర్లు రాజీనామా యివ్వకుండా, అలాగే అంటిపెట్టుకొని కూర్చున్నారు. అకాలీల నాయకుడైన మాస్టర్ తారాసింగ్‌యొక్క ఉత్తరువు వల్ల జోగేంద్రసింగ్ రాజీనామా నీయలేదు. హిందూ మహాసభ నాయకులైన సవార్కార్, మూంజీల వత్తిడి వల్ల జె. పి. శ్రీవాస్తవ అను మరొక కౌన్సిలర్ రాజీనామా ఈయకుండా ఉండుకున్నాడు. మహేశ్వర్ దయాళ్ శేత్ మొదలయిన హిందూమహాసభ ప్రముఖులలో యీ విషయం ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వంక్రింద గులాములై, అధికారాలకు దేవురించే వైనాయకుల పంథావల్ల నానాటికి దేశంలో వ్యాపించుతూన్న ఐక్యతలో బీటలు ఏర్పడతాయి.

బెంగాల్ శాసనసభలో ప్రధానమంత్రి ఫజ్లుల్‌హక్ ఒక ప్రకటనగావిస్తూ, బెంగాల్ మంత్రులందరూ గవర్నరుమధ్య, డిపార్టుమెంటు ఆఫీసర్లమధ్య, నలిగిపోతున్నారనీ, స్వతంత్రించి ఒక్కపనీ చేయలేకపోతున్నామనీ, చెప్పారు.

గాంధీజీవిడుదల విషయమై దేశంలో వివిధపార్టీల మధ్య, నాయకుల మధ్య ఏర్పడినంత ఐక్యత ఇటీవల ఎప్పుడూ ఏర్పడలేదు.

వైస్రాయి, చర్చిల్, అమెరీ

అయినప్పటికీ, సామ్రాజ్యవాదులుతమపాతపంథాను విడిచిపెట్టడంలేదు. గాంధీజీని గురించీ, కాంగ్రెసును గురించీ, ఇండియా ప్రభుత్వం ఫిబ్రవరి 10 ని గావించిన ప్రకటన అనంతరం కొత్తపరిస్థితులేవీ ఏర్పడలేదు కాబట్టి గాంధీజీని విడుదలచేయడానికి వీల్లేదంటూ వైస్రాయి జవాబిచ్చాడు: భారత దేశాన్ని రక్షించే నిమిత్తం ఇండియా ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించాలంటూ పార్లమెంటులో బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ప్రకటించాడు. ఇండియారక్షణలను భగ్నంగావించేటందుకు ప్లానువేసిన వారిని విడుదలచేయడం ప్రమాదకరమని ఇండియా మంత్రి అమెరీ జవాబిచ్చాడు.

దేశంలోను, దేశంబయట, ప్రజలెంత ఆందోళన చేసినప్పటికీ, తమసామ్రాజ్యాన్ని సురక్షితంగాకాపాడుకోవాలనే పాలసీ యీ ప్రకటనలలో స్పష్టంగా కనపడుతోంది.

విదేశాలలో పత్రికల ఆందోళన

కాని ప్రపంచ ప్రజలు భారతదేశ రక్షణకు గాంధీజీ విడుదల ఎంత అవసరమో గుర్తించుతున్నారు. గాంధీజీ చనిపోతే దేశరక్షణను భగ్నపరచే పరిస్థితులేర్పడతాయి కాబట్టి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ బ్రిటన్‌లో "మ్యాంచెస్టర్ గార్డియన్", "న్యూస్ క్రానికల్" "న్యూస్టేట్సుమన్" "డెయిలీ వర్కర్" (కమ్యూనిస్టు) మొదలైన పత్రికలు వ్యాసాలు వ్రాశాయి. గాంధీజీ చనిపోతే, భారత దేశ సమస్య పరిష్కరించబడక పోవచ్చునని "టైమ్సు" పత్రిక వ్రాసింది. "సెంట్రల్ డెయిలీ న్యూస్" వంటి విఖ్యాత చైనా పత్రికలలో గాంధీజీ విడుదలను కోరుతూ వ్యాసాలు వ్రాయబడ్డాయి. అమెరికాలోకూడా "చికాగో సన్," "నేషన్," "న్యూయార్కు టైమ్సు" మొదలైన పత్రికలు గాంధీజీని ఎట్టి షరతులు లేకుండా విడుదలచేయాలని హెచ్చరించాయి.

బ్రిటిష్ ప్రముఖుల ఒత్తిడి

బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ తరపున కామ్రేడ్ హారీ పాలిట్ వైస్రాయికీ, అమెరీకి, యీ క్రింది టెలిగ్రాం ఇచ్చాడు : "భారత దేశ ప్రతిష్టంభన నానాటికి తీవ్రతరమౌతూన్నందుకు యీ దేశంలోని అభివృద్ధి కాముకులు ఆందోళన పడుతున్నారు. గాంధీజీనీ, ఇతర కాంగ్రెసు నాయకుల్నీ విడుదలచేసి, మిత్రరాజ్య ప్రజల శ్రేయస్సుకై వారితో ఒడంబడిక చేసుకోవలసిందని మేము గట్టిగా కోరుతున్నాం." బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకులు ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తూన్నప్పటికీ, లేబరు పార్టీ సభ్యులనేకమంది కలిసి, ఇండియా కార్యదర్శి అమెరీవద్దకు డెప్యుటేషన్ వెళ్ళి గాంధీజీ విడుదల అత్యవసరమని ఒత్తిడి చేశారు. రంగు జాతుల అభివృద్ధి సంఘం తరపున బ్రిటిష్ ప్రధానికొక టెలిగ్రాం పంపబడింది లండన్‌లో నివసించుతూన్న భారతీయులు అధికారవర్గానికి టెలిగ్రాంలు, డెప్యుటేషన్లు పంపారు.

అమెరికాలో

అమెరికాలో సుప్రసిద్ధ రచయిత్రి పెరల్‌బక్, "నేషన్" పత్రికా సంపాదకుడైన రోబర్టు బెండినర్ మొదలైనవారు గాంధీజీ విడుదలకై అమెరికన్ అధ్యక్షుడు కృషిచేయవలసిందని హెచ్చరిస్తూ టెలిగ్రాముల వర్షం కురిపించారు.

హెచ్చరిక

కాబట్టి, ప్రపంచ ప్రజలెవరినీ సామ్రాజ్యవాదులు మోసం చేయలేకున్నారు. గాంధీజీ ఫాసిజానికి అనుకూలుడుకాడనీ, మిత్ర రాజ్య ప్రజల విజయాన్నే అతడు కోరుతున్నాడనీ, బ్రిటిష్ - అమెరికన్ ప్రజలకు తెలుసు అమెరీ ముఠా గావించే విషప్రచారానికి వారు లొంగరు.

ఇక మనదేశం విషయం. గాంధీజీయెడల ప్రభుత్వమవలంబించిన వైఖరికి ప్రజలు మళ్ళీ రెచ్చిపోయి విధ్వంసక చర్యలలో ఎక్కువగా పాల్గొనకపోవడం సంతోషించవలసిన విషయం గాంధీజీ వ్రాసిన జాబులలో దౌర్జన్యం అంటే అతడెంత బాధపడుతున్నాడో గమనించారు అట్టిచర్యలలో పాల్గొనడం అంటే అర్థం, గాంధీజీని నిర్బంధించిన సామ్రాజ్యవాదుల్ని బలపరచడమేనని ప్రజలు తెలుసుకుంటున్నారు. దేశరక్షణ నిమిత్తం, గాంధీజీ విడుదలకొరకు, దాదాపు అన్ని పార్టీలవారు ఒండొరులకు బాగా దగ్గరకు వస్తున్నారు. కాని యింత మాత్రంచేత సరిపోదు. విధ్వంసక చర్యలు జరుగకుండా మాన్పడానికి ఎంత ఎక్కువ కృషిచేస్తే, గాంధీజీని అంత త్వరగా విడుదల చేయించ గల్గుతాం. గాంధీజీని ప్రస్తుతం విడిపించలేకపోయినా, సామ్రాజ్య వాదం దేశీయులకూ — ప్రపంచ ప్రజలకూ ఎంతదూరమై ఏకాకిగా నిలబడి వుందో గ్రహించాలి విధ్వంసక చర్యలను పూర్తిగా అరికట్టి, ఆహారసమస్యపై ప్రజలందరినీ సమీకరించిననాడు, ప్రపంచ ప్రజల సామభూతి, మన ప్రజాఐక్యత ఇంకా అనేకరెట్లు ఎక్కువై, సామ్రాజ్యవాదుల్ని లొంగతీయగల్గుతాం. ముస్లింలీగ్‌యొక్క సహకారాన్ని పొందడానికికూడా మార్గం యిదే.

—కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ.

ప్రజాశక్తి

3—3—1943 బుధవారం

ప్రభుత్వం ఎప్పటి పాటే పాడింది!

గాంధీజీని విడుదల చెయ్యాలని, 'మృత్యు'ముఖాన్నుంచి గాంధీజీని రక్షించాలని, ప్రపంచప్రజలు కోరుతున్నారు. దినదినం వృద్ధిగాంచుతున్న ప్రజావాంఛితాన్ని ఎదుర్కొడానికి, నిరాకరించడానికి కాకపాటుగా ఇండియాప్రభుత్వం "1942-43 అల్లరులకు కాంగ్రెసు బాధ్యత" అనే కరపత్రాన్ని ప్రకటించింది.

[illegible] సామ్రాజ్యవాదులు ఎప్పటి పాటనే పాడారు. అగస్టు 9 తరువాత జరిగిన దౌర్జన్యాని కంతకు గాంధీజీయే కారణమని చూపడానికి, గాంధీజీ అరెస్టు అనంతరం హరిజన్ పత్రికలో ప్రకటించబడిన వ్యాసాలను చూపారు. గాంధీజీకి [illegible] గాంధీగారి భావాలను అతిక్రమించి వుంటా [illegible] ఒక వింతవాదన యీకర [illegible] అల్లరులు ప్రారంభమయిన కొలదిరోజులలో అగస్టు 14 వ తైదులోనుంచి వైస్రాయికివ్రాసిన జాబులో ప్రభుత్వము [illegible] నాయకులను అరెస్టుజేసి, అరాచక చర్యలను రెచ్చగొట్టిందని గాంధీజీ, స్పష్టంగా వ్రాశాడు, అసలు గాంధీజీ చేసిన ఆ ప్రకటనను ప్రజలకు అందనివ్వకపోవడం వల్లనే అరాజక చర్యలు తరువాత కొనసాగాయి. అందుచేకూడ [illegible] ప్రభుత్వానిదే. గాంధీజీ స్వయంగా కాదని వ్రాసినా, ఆయన [illegible] హరిజనపత్రిక నడిపినవారే సరిగ్గా తెలిపారపడలేకంటే హాస్యాస్పదం వుంటబోదు.

గాంధీజీ జపాను దురాక్రమణను ఎదిరించడానికి మిత్రరా[illegible] భారతదేశంలో వుండవచ్చునని అంగీకరించడం [illegible] జపానును ఎదిరించడానికి మిత్రరాజ్యసైన్యాలకు అవకాశ మివ్వడం, గాంధీజీ ఉద్దేశ్యంకాదనీ ఆరోపించబడింది. గాంధీజీ తనలేఖలో కాంగ్రెసు మిత్రరాజ్యాల విజయాన్ని కోరుతూందనీ, ఫాసిజంతో జయప్రదంగా పోరాడ [illegible] ప్రభుత్వాన్ని కోరిందనీ, స్పష్టపరచాడు.

అయినప్పటికీ ప్రభుత్వం తన వెనుకటి వితండవాదాన్నే వల్లింపుతూంది. ఇందుకు అది చూపే కారణాలేమిటి? జాతీయ [illegible] అయిన కాంగ్రెసును, మహాత్ముణ్ణి అబద్ధాలాడుతున్నారనటానికి ప్రభుత్వం చూపుతున్న ఆధారాలేమిటి? అది చూపే [illegible] ఎందుకూ పనికిరానిది. బ్రిటిషు న్యాయశాస్త్రం [illegible] పనికిరానిది.

[illegible] జయప్రకాశనారాయణ జాబులోని భాగాలను ప్రభుత్వం ఉదహరించింది. జయప్రకాశ నారాయణ లేఖలోని [illegible] మరేపి దానికి దొరకలేదన్నదే విషయమే ప్రభుత్వ [illegible] ఎంత నిరాధారమైనవో ద్యోతకపరుస్తుంది. మొదటి [illegible] నాయకులను అరెస్టు చేసినపుడు జయప్రకాశ జైలులో వున్నాడు. తరువాత జైదులోనుంచి తప్పించుకొన్నాడు. అందుచే అతని వ్రాతలు వర్కింగ్ కమిటీ, లేక మహాత్మునియొక్క అభిప్రాయాలను తెలుపుతాయనడంలో అర్థంలేదు. అంతేగాక జయప్రకాశ నారాయణ కాంగ్రెసు నాయకత్వానికంటే ఫార్వర్డ్ బ్లాకుకే సన్నిహితంగా వుండటం అందరికీ తెలిసిన విషయమే. [illegible] ఫాసిష్టుల ప్రచారం సాగించుతున్న సుభాస్ [illegible] కాంగ్రెసు నాయకులకు ఆపాదించడం ఎంత [illegible] జయప్రకాశ మాటలను గాంధీజీకి అంటగట్టడం [illegible] అనుమానం.

[illegible] ఆధార రహితమైన ఆరోపణలతో గాంధీజీపై ప్రభుత్వం [illegible] చేయలేకపోయింది, అందుచే గాంధీజీ స్పష్టంగా "దౌర్జన్య రాహిత్యాన్ని" గురించి చెప్పినప్పటికీ, అది దౌర్జన్యాన్ని కప్పిపుచ్చడానికి చేసిందేనని ప్రభుత్వం అనుకోమంటూంది.

ప్రభుత్వ వాదనలోని బలహీనతంతా యిచ్చట ప్రత్యక్షమవుతూంది. అది విధ్వంసక చర్యలకు బాధ్యత కాంగ్రెసుదే [illegible] చేయలేకపోయింది. ఐనప్పటికీ ప్రభుత్వం అదే [illegible] వల్లించడంలో అర్థమేమిటి?

ప్రభుత్వం భారత ప్రజలందరకు దూరమయింది. ప్రభుత్వాధికారాన్ని ప్రజా ప్రతినిధులకు అప్పగించ నిరాకరించడమే [illegible] కారణం, యుద్ధంలో భారత ప్రజల సహకారాన్ని ప్రపంచ ప్రజలు కోరుతున్నారు. ఫాసిస్టు దుండగీండ్లను జయించడానికి వారు భారత ప్రజా బలాన్ని కోరుతున్నారు. అందుకు సామ్రాజ్యవాదులు కల్పించుతున్న ఆటంకాలను తొలగించడానికి వారు కృషిచేస్తున్నారు. ఫాసిజాన్ని జయప్రదంగా ఎదిరించడానికి అవసరమైన ప్రజా హక్కులను భారతదేశానికి యివ్వాలని బ్రిటిష్ ప్రజలతోసహా ప్రపంచ ప్రజలంతా కోరుతున్నారు. అందుచే నేడు బ్రిటిషు సామ్రాజ్యవాదులు భారతీయులకు స్వాతంత్ర్యం యివ్వ నిరాకరించడానికి మరోసాకు దొరకడం లేదు. ఫాసిజాపక [illegible]లమనీ, విధ్వంసక చర్యలను సాగించి యుద్ధ కృషికి [illegible] తగులుతూందనీ నిరూపించటమొక్కటే ప్రజలను మభ్యపెట్టడానికి మిగిలిన మార్గం. అందుచే గాంధీజీ నిరాకరించినా, ప్రభుత్వం ఈ నిష్ఠేతుకమైన వాదనలనే మరల మరల సాగించుతూంది. గాంధీజీ విడుదలను కోరుతున్న ప్రపంచ ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ కరపత్రాన్ని ప్రభుత్వం ప్రకటించింది.

భారతదేశాన్ని గురించి ఏమాత్రం తెలిసినవారైనా ఈ కరపత్రాన్ని చూచి మోసపోరు. బ్రిటను అమెరికాలోని ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు యీ ప్రచారాన్ని నమ్మరు. గాంధీజీ భారత స్వాతంత్ర్యాన్ని మాత్రమే కోరుతున్నాడనీ, ప్రపంచ ప్రజావిజయానికి భారత ప్రజల సహకారం అవసరమని వారెరుగుదురు.

ఈ సమయంలో బ్రిటీషు సామ్రాజ్యవాదులకు భారత ప్రజా వాంఛలను నిరాకరించడానికి భారత దేశభక్తులు యుద్ధవ్యతిరేక మనేసాకు తప్పమరేదీ లేదని గమనించాలి. విధ్వంసక చర్యలను అరికట్టి, భారత ప్రజైక్యతను నిర్మించితే సామ్రాజ్యవాదుల వాదనను తునాతునకలు చేయగలమని గమనించాలి. ముస్లిం జాతుల స్వయం నిర్ణయహక్కును గుర్తించి జాతీయైక్యతను నిర్మించడానికి, దేశభక్తులందరూ కృషిచేయాలి. ఆహార కరువును తొలగించడానికి దేశభక్తులంతా కలిసి పనిచేసి ప్రజైక్యతకు పునాదివేయాలి. దినదినాభివృద్ధిగాంచుతున్న ప్రజాసమీకరణ, ప్రజాబలంద్వారానే గాంధీజీని విడుదల చేయించ గల్గుతాము. జాతీయ ప్రభుత్వాన్ని సాధించి జపాన్ శత్రువును జయప్రదంగా ఎదిరించ గల్గుతాము; భారతస్వాతంత్ర్యాన్ని స్థాపించగల్గుతాము.

మహాజర్లు - టెలిగ్రాములు - కేబుల్సు

వైస్రాయిమీద వర్షం కురుస్తున్నాయి

గాంధీజీని ఎట్టిషరతులులేకుండా విడుదలచేయాలని కోరుతూ రాష్ట్రములో యీ క్రింది విధంగా ఆందోళన జరిగింది.

తూర్పు గోదావరి

రాజోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ, తాలూకా రైతుసంఘం, తరపున, టేకిశెట్టిపాలెం రైతు - వర్తక సంఘాల తరపున, జగ్గన్నపేట చేనేత పారిశ్రామిక సంఘం తరపున, ముంగండ గ్రామవాసుల తరపున, మండపేట - రామచంద్రపురం పౌరుల తరపున, వైస్రాయికి టెలిగ్రాములు పంపబడ్డాయి. ఆంధ్రదేశంలో ఎక్కువ ప్రసిద్ధికెక్కిన అంతర్వేది తీర్థంలో కమ్యూనిస్టులు గాంధీజీ విడుదల గురించి, జాతీయైక్యతయొక్క అవసరాన్ని గురించి ప్రచారం చేశారు.

పశ్చిమ గోదావరి

గాంధీజీ విడుదలకై ఏలూరు పట్టణ విద్యార్థి సంఘంవారు, చాటపర్రు రైతులు, ఏలూరు తాలూకా యువజన సంఘంవారు, వైస్రాయికి టెలిగ్రాము లిచ్చారు. భీమవరం తాలూకాలో యీ క్రింది గ్రామాలనుంచి టెలిగ్రాములు పంపించారు. యండగండి, ఉనుదుర్రు, కోరుకొల్లు, మహదేవపట్నం, వాండ్రం, కోలనపల్లి, బొండాడ, ఆక్కిరం, ఏలూరుపాడు, జువ్వలపాలెం, కాళ్ళకూరు, కాళ్ళ, దొడ్డనపూడి, గరగపర్రు, నషడూరు, తోలేరు, అండలూరు, పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘం తరపున, భీమవరం తాలూకా కమ్యూనిస్టు కమిటీ తరపున, కూడా టెలిగ్రాములు పంపారు. తణుకుతాలూకాలో పొలమూరు, ఇలపర్రు, సిద్ధాంతం, అత్తిలి, పాలూరు, కంచుమర్రు, మల్లిపూడి, ఏలేటిపాడు, తణుకు గ్రామాలనుండి, తణుకు విద్యార్థి సంఘం తరపున, విజ్ఞాన సమితి తరపున, వర్తకసంఘం తరపున, టెలిగ్రాములు పంపారు. భీమవరం తాలూకాలో పోస్టుమాస్టర్లు టెలిగ్రాములు నిరాకరించడంవల్ల చాలా టెలిగ్రాములు ఆగిపోయాయి. భీమవరం పోస్టాఫీసుకు 25 వ తేదీని కామ్రేడ్ పేరిచర్ల సోమన్న టెలిగ్రామును తీసుకువెళ్ళగా, పోస్టుమాస్టరు లోపలికి రమ్మని పోలీసు ఇన్స్పెక్టరుకు కబురు చేశాడు. ఇన్స్పెక్టరువచ్చి కామ్రేడ్ సోమన్నను అరెస్టు చేశాడు. కాని, రాత్రి 9 గంటలకు జిల్లా సూపరింటెండెంటు వని మీదవచ్చి, టెలిగ్రాములు యివ్వుట తప్పుకాదని విడుదల చేశాడు.

కృష్ణాజిల్లా

బందరు తాలూకాలో ఈ క్రింది సంస్థల తరపున గాంధీజీ విడుదలకై వైస్రాయికి టెలిగ్రాములు పంపారు: తాలూకా కమ్యూనిస్టు కమిటీ, తాలూకా రైతు సంఘం, తాలూకా యువజన సంఘం, పెదన రైతు - యువజన - కమ్యూనిస్టు సంఘాలు, పెందుర్రు యువజన సంఘం, కప్పలదొడ్డి యువజన సంఘం, గూడూరు యువజన సంఘం, పెదనలో 23వ తేదీని "గాంధీజీని విడుదలచేయాలి!" "విధ్వంసకచర్యలుమానాలి!" మొదలైన నినాదాలువ్రాసి 10 కేంద్రాలలో అంటించారు. మరునాడుగ్రామాధికారులు, పోలీసులు, సివిక్ గార్డులు వచ్చి వాటిని పీకివేశారు.

కాటూరు, తిరువూరు, నందిగామ, వత్సవాయి, కంచికచర్ల, పొన్నవరం, పేరకలపాడు, వీరులపాడు, కొణతమాత్మకూరు, చవుటపల్లి, మాచినేనిపాలెం, దబ్బాకుపల్లి, చింతలపాడు, కంచెల, వెంగనాయకుదుపాలెం, శెనగపాడు, అయితవరం, రాఘవాపురం, కమ్మవారిపాలెం, నవాబుపేట, గ్రామస్థులతరపున, గుడ్లవల్లేరు యువజన సంఘం తరపున ప్రజలు వైస్రాయికి టెలిగ్రాములు పంపించారు గుడివాడ, బొడ్డపాడు, పెనమలూరు, ఎనికేపాడు, యువజన సంఘాల తరపున, బెజవాడ ప్రెస్ వర్కర్సు యూనియన్ తరపున, తీర్మానాలు పంపబడ్డాయి బందరులో పట్టణ విద్యార్థి సంఘం తరపున 7 ప్రచారక దళాలు ఆందోళన సాగించుతున్నాయి. జాతీయ విద్యార్థి సంఘసానుభూతిపరులు ప్రచారకులకు తోడ్పడుతున్నారు.

గుంటూరుజిల్లా

మంచికలపూడి గ్రామంనుండి బ్రిటిష్ ప్రధానికొక కేబిలు (మహిళా సంఘం తరపున). దుగ్గిరాల గ్రామంలో వైస్రాయికి 12 టెలిగ్రాములు. మోరంపూడి, రేవేంద్రపాడు నుండి 2 టెలిగ్రాములు పంపబడ్డాయి.

గుంటూరు హిందూ కాలేజీలో విద్యార్థులు 12న తేదీని శాంతియుతంగా సమ్మెచేశారు. పట్టణ విద్యార్థి వర్కర్సు వది దళాలుగా ఏర్పడి, 12 విద్యార్థి హాస్టళ్ళలో సుమారు 300 మంది విద్యార్థుల్ని సమావేశపరచి నిరసన సభల నేర్పాటుచేశారు. గాంధీజీ విడుదలను కోరుతూ ప్రతి హాస్టల్ తరపున నిరసన తీర్మానాలు, టెలిగ్రాంలు పంపించారు. యూనివర్సిటీ, హిందూ కాలేజీలలో బ్రహ్మాండమైన నిరసన సభలు జరిగాయి. 1000 మంది విద్యార్థులు ఐక్యకంఠంతో గాంధీజీ విడుదలను కోరారు. ప్రచారక దళాలు, జాతీయ విద్యార్థి సంఘ సానుభూతిపరులు గల ఒక హాస్టలులో గావించిన కృషి ఫలితంగా, ఐక్యతా వుద్యమం యొక్క అవసరాన్ని వారు గ్రహించారు. పట్టణ విద్యార్థి సంఘంతో కలిసి పనిచేయడానికి అంగీకరించారు. మరొక హాస్టలులో, చర్చల అనంతరం వైస్రాయికి టెలిగ్రాం పంపించే నిమిత్తం జాతీయ విద్యార్థి సంఘ సభ్యులే చందాలిచ్చారు. కొత్తపేటలోని ప్రజలు బ్రిటిష ప్రధానికి కేబిలు పంపేనిమిత్తం 2 గంటలలో రు 12 యిచ్చారు.

రేపల్లె తాలూకాలో 19 వ తేదీనుండి 26 వరకు కమ్యూనిస్టులు 12 గ్రామాలలో ప్రచారంచేశారు. 30 గ్రూపు మీటింగులకు 400 మంది హాజరయారు. వైస్రాయికి పంపిన మహజరుపై 780 మంది సంతకాలు చేశారు ప్రజలవద్ద చందాలు వసూలుచేసి 15 టెలిగ్రాము లిప్పించారు. స్త్రీ దళాలు ప్రత్యేకంగా 5 గ్రామాలనుండి 5 టెలిగ్రాములు పంపేటట్లు చేశారు. 170 సంతకాలు సేకరించారు. ఒంగోలు తాలూకాలో యీక్రింది సంస్థల తరపున వైస్రాయికి టెలిగ్రాములు పంపబడ్డాయి: తాలూకా యువజనసంఘం, తాలూకా కమ్యూనిస్టు కమిటీ, తాలూకా రైతుసంఘం, ఒంగోలు విద్యార్థిసంఘం, ఒంగోలు పురజనులు. ఒంగోలు పురజనుల తరపున, బ్రిటిష్ ప్రధానికొక కేబిల్ కూడా పంపారు.

నెల్లూరుజిల్లా

కోవూరు, పాటూరు, బుచ్చిరెడ్డిపాలెం, పల్లాప్రోలు, బేబాల, మువ్వారు గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానించబడింది. వేగూరు గ్రామయువజన సంఘం మరొక తీర్మానం గావించారు. ఎం. ఎస్. ఎం. రైల్వే పనివారల సంఘంయొక్క చిత్రగుంట శాఖ తరపున వైస్రాయికి టెలిగ్రాం పంపారు.

తిరుపతి పౌరుల తరపున, కమ్యూనిస్టుపార్టీ కమిటీ తరపున, విద్యార్థి సంఘం తరపున, 3 టెలిగ్రాములు వైస్రాయికి పంపించారు.

అరెస్టులు - విడుదలలు

రాజమండ్రి ఐ. యల్. టి. డి. పుగాకు కంపెనీలో పనిచేసే 13 గురు స్త్రీలను యజమానులు అకారణంగా డిస్మిసు చేయడంవల్లను, మేస్త్రీలు, సూపర్వైజర్లు స్త్రీలపై అసభ్యంగా ప్రవర్తించడం వల్లనూ, సుమారు 1000 మంది స్త్రీలు 17-2-43 న సమ్మెచేశారు. కామ్రేడ్ సి. సీతారాం, లక్ష్మిపతి, సమ్మెదార్ల తరపున యజమానివద్దకు రాయబారం వెళ్ళి సమ్మె పరిష్కారానికి కృషిచేశారు. తత్ఫలితంగా యజమానులు డిస్మిసుచేయబడ్డవారిని విచారణచేసి తిరిగితీసుకోవడానికి, స్త్రీలయెడల అసభ్యప్రవర్తన జరగకుండా చూడడానికి హామీ ఇచ్చారు. ఈ విషయం కార్మికులకు తెలియజేసి, వారిని పనిలోకి పంపించారు. సమ్మె పరిష్కారమయింది. కాని, పై యిద్దరు కామ్రేడ్లునీ పోలీసులు అదే రోజున అరెస్టుచేశారు.

12-2-43 న పాలపర్రు (గుంటూరుజిల్లా) గ్రామమందలి సంస్కృతాంధ్ర హిందీవిద్యాలయ ప్రధానాధ్యాపకులైన కామ్రేడ్ ముమ్మనేని లక్ష్మీనారాయణ, బి. వెంకటేశ్వర్లు బి. వి. రాజు, కొల్లా వెంకట్రామయ్యగార్లను అరెస్టుచేసి 15 రోజులు రిమాండులోవుంచి విడుదల చేశారు

విధ్వంసక చర్యలలోను, యుద్ధ వ్యతిరేక ప్రచారంలోను, పాల్గొంటున్నారనే నిరాధారమైన ఆరోపణలతో చీరాల పోలీసులు కామ్రేడ్స్ చల్లా లక్ష్మీపతి, జి శేషయ్యగారలపై పెట్టిన కేసు 16-2-43 న ఒంగోలు మేజిస్ట్రేటు కొట్టివేస్తూ తీర్పు చెప్పాడు.

ప్రధానమైన కార్మికరంగంలోనే

[illegible] రైలుమార్గం ప్రాధా[illegible] ఒక అయువు[illegible] రైల్వేరంగంలోనే అధికా[illegible] [illegible] రైల్వే కార్మికులు [illegible] [illegible] కావలసివస్తూంది. దేశం [illegible] రైల్వే [illegible] వేరే [illegible] సాగనిస్తు[illegible]

న్యాయమైన కోర్కెలు

[illegible] ఎంతోకాలం [illegible] రూపాయిల [illegible] 10-8-0 [illegible]

నెరవేర్చక తప్పిందికాదు. తమకు సరిపడేటంత నష్టయికోసం చవుకడిపోల కోసం, విమాన దండయాత్రలనుండి తగిన రక్షణ కోసం ఖరగ్పూర్ కార్మికులు ఆందోళన చేస్తూ వచ్చారు. ఈ కోరికల కోసం ఒక పిటిషన్ తయారుచేసి రైల్వే బోర్డుకి, బి. యన్. ఆర్. కంపెనీకి పంపారు. దానిమీద కార్మికులలో ముప్పాతికపాళ్ల సంతకాలు చేశారు. కార్మికుల వత్తిడికి లొంగివచ్చి కార్మికులకు నెలకు సరిపడ సేర్ల (తూకం) గోధుమలు లేక బియ్యం, అయిదుశేర్ల పప్పు, రెండుశేర్ల నెయ్యి, నాలుగుశేర్ల నూనె, మూడుశేర్ల ఉప్పు, మూడుశేర్ల పంచదార ఇవ్వడానికి అంగీకరించారు ఈ విధంగా బి. బి. సి ఐ; జి. ఐ. పి. రైల్వేలో జరుగనున్న ప్రమాదాన్ని ఇక్కడ అధికారులు తప్పించారు.

నైజాం రైల్వేలో

నైజాంలో కార్మికులు తమ సాధారణ ట్రేడు యూనియను హక్కులకోసం పోరాడి విజయం పొందారు లోగడ ఎలక్ట్రికల్ వర్కర్లు తమ కోర్కెలను గురించి రాయబారాలద్వారా పరిష్కరించుకొందామని నైజాం రైల్వే అధికారులకు సూచించారు. కాని ఈ అధికారులు కార్మిక సంస్థ చట్ట సమ్మతమైనది కాదనే మిషతో ఈ సూచనను త్రుణీకరించారు. ఆపై ఎలక్ట్రికల్ వర్కర్సు 14 రోజుల నోటీసిచ్చి, సమ్మెకట్టారు. వెంటనే వీరిలో కొందరిని అరెస్టు చేశారు. [illegible] యూనియన్ నాయకులు [illegible] కుదర్చడానికి ప్రయత్నిస్తుంటే, వాళ్ళందరినీ కూడా అరెస్టు చేశారు అధికారులు. యూనియన్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ వేలకొలది నైజాం రైల్వే వర్కర్లు [illegible] సమ్మె చేశారు. [illegible] అధికారులు కార్మికులను వర్కుషాపుల్లోకి రానివ్వలేదు. తమ పనిపాటలను గురించి

దండాలంగా వుండేవి. కార్మికులందరూ వాటిని నిరాకరించడంతో ఇప్పుడు పెరగిండి ఇస్తున్నారు బియ్యం, అగ్గిపెట్టెలు మొదలైనవి చాలి చాలకుండా అందడం వల్ల కార్మికులలో అసంతృప్తి పెరిగిపోతోంది ఈ అసంతృప్తి తొలగాలంటే అధికారులు ధాన్యపుడిపోలో కనీసం అరుసరుకులను నియమించి, కార్మికుల కుటుంబాలకు వాటానికి సరిపోయే బియ్యం, జొన్నలు మొదలగునవి ఒకేసారి సప్లయి చేయాలి, పోలీసులు షాపులోనికి రాకూడదు, నెలకు కార్మికుని కుటుంబానికి రెండు అగ్గిపెట్టెలు సప్లయి చేయాలి అని కార్మికుల కోరిక.

గుంతకల్ బ్రాంచివారు మొన్న 17 వ తేదీని సమావేశమయి తమ ఇబ్బందుల్ని గురించి తీర్మానాలు జరిపారు. అఖిలభారత రైల్వే కార్మికుల ఫెడరేషన్ యుద్ధ అలవెన్సు, ధాన్యపు డిపోల విషయమై చేసిన సూచనలను గురించి రైల్వేబోర్డువారేమీ ఆలోచించక పోవడాన్ని ఖండించారు. యుద్ధ అలవెన్సు 30 రూపాయలు ఇప్పించాలనీ, రైల్వేబోర్డు తమ కోర్కెలను నెరవేర్చునట్లు వత్తిడి తేవాలని తీర్మానించారు. గుంతకల్-హిందూపురం, గుంతకల్-గదగ్ బ్రాంచీలతోసహా రోడ్ పైని కార్మికులకు జీతాలందిన మరునటిదినమే సరుకులు సప్లయిచేయాలని కోరారు, అక్కడక్కడ కార్మికులకు జరిగిన అన్యాయాలను గురించి తీర్మానాలు చేశారు.

బెజవాడ బ్రాంచి

యం. యస్. యం. రైల్వే బెజవాడ బ్రాంచివారు కూడా అధికధరల అలవెన్సుకోసం ఆందోళన జరుపుతున్నారు మొన్న 18 వ తేదీని వర్కర్ల సభ జరిపారు, యుద్ధ అలవెన్సు విషయంలో రైల్వే అధికారులు చూపుతూన్న నిర్లక్ష్యస్వభావాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికులకు అనుకూలంగా వుండేటట్లు ధాన్యం సప్లయి డిపోలు ఏర్పరచాలని కోరారు. అఖిల భారత రైల్వే ఫెడరేషన్ ఈ సమస్యపైని రైల్వే బోర్డుతో సాగించే సంప్రదింపులు జయప్రదమవడానికి దేశమంతటా కార్మికులు ఆందోళన, ప్రదర్శనాలు, డెప్యుటేషన్లు, మొదలైనవి జరపాలని తీర్మానించారు.

అధికారుల ప్రమాదకర ప్రవర్తన

[illegible] రైల్వే అధి[illegible] 10-8-0 [illegible]

[illegible] అనంతరం [illegible] [illegible] మానం [illegible] [illegible] వేల మంది [illegible] కార్మి[illegible] ముందుకు [illegible] అధికారు[illegible] ఈ రెండు [illegible] అధికారు[illegible] చేశారు. [illegible] పనివారు [illegible] ఈసంఖ్య

[illegible]కాదు

[illegible]వో గ్రహం [illegible] విజంగా [illegible] సాగిస్తున్న [illegible] కోర్కెలను [illegible] యస్. ఆర్. [illegible]

హామీలిస్తే రానిస్తామన్నారు. ఆత్మాభిమానంగల కార్మికులిందుకు అంగీకరిస్తారా?

ఇదంతా పరిష్కారం చేయడానికి అఖిలభారత రైల్వేయూనియన్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు కాలప్పగారు జనవరిలో సికింద్రాబాదు వెళ్ళారు. కార్మిక నాయకుల్ని అధికారులు విడుదలచేయ నిరాకరించడంవల్ల వారి ప్రయత్నాలన్నీ విఫలమయాయి. తమ నాయకులను విడుదల చేసినతరువాతనే ఇతర విషయాలను గురించి ఆలోచిస్తామని కార్మికులు భీష్మించి కూర్చున్నారు. కాలప్పగారు తిరిగి వెళ్ళిపోయారు. వారు వచ్చివేసినతరువాత అధికారులకు తెలివివచ్చింది. దబాయించి కార్మికులను లొంగదీయడం అసాధ్యమని గుర్తించారు. కార్మికుల సమిష్టి శక్తికి అధికారులు లొంగిరాక తప్పిందికాదు. సమ్మెలో పాల్గొన్నవారి మీద పగ సాధించకుండా వుండడానికి, కార్మికులమీద నేరారోపణలను రద్దు చేయడానికి, ఈ సమ్మెలో కేసులు పెట్టకుండా వుండడానికి, కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెలను నెరవేర్చడానికి ప్రయత్నించుటకు అధికారులు అంగీకరించారు. ఈవిధంగా కార్మికుల ఐక్య కృషి ఫలితంగా నైజాం రైల్వేలో ప్రతిష్టంభన తొలగింది.

యం. యస్. యం. రైల్వేలో

యం. యస్. యం. రైల్వేలోకూడా కార్మికులు న్యాయమైన కోర్కెలకోసం ఎంతోకాలంనుంచి ఆందోళన జరుపుతూనే వున్నారు ప్రజాశక్తి పాఠకులకు ఈ ఆందోళన సువిదితమే. ఈ కోర్కెలు అనేకచోట్ల ఇంకా తృప్తికరంగా నెరవేరలేదు. హుబ్లీ వర్కుషాపులో సుమారు అయిదువేలమంది పనిచేస్తుంటారు. వీరందరి అవసరం తీర్చడంకోసం అధికారులు ఒక షెడ్డువద్ద ఒకే ఒక ధాన్యపు డిపో పెట్టారు. అందులో ఒకే ఒక గుమాస్తా. ఇక రోజుకెంత మందికి బియ్యం దొరకగలదో వూహించుకోవచ్చును. సప్లయిచేసే బియ్యం మొదట్లో రాళ్ళు, మట్టితో నానా

రేషన్సు ఇవ్వడంలో ఆంగ్లో-ఇండియన్, ఇండియన్ మొదలయిన విభేదాలను పాటించడం ఖండించి, ఈ విభేదాలు పనివారల ఐక్యతను భంగపరుచును కాబట్టి ఈ పద్ధతి మానుకొని అందరికీ ఒకే రేషనిచ్చు పద్ధతి ప్రకారం 31 రూపాయిలు ఇప్పించాలని కోరారు. జాతీయ నాయకులను విడుదలచేసి జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలనీ, కార్మిక నాయకులను విడుదల చేయాలని తీర్మానించారు.

యం. యస్. యం. రైల్వేవర్కర్ల యూనియన్ గతమాసం మదరాసులో సమావేశమయి ఈసమస్యలపైని తీర్మానాలు జరిపింది.

ఇంత విరివిగా వ్యాపించి ఉన్న ఈ ఆందోళనను శాంతింపజేయడానికి అధికారులు సరియయిన చర్యలు తీసుకొనకపోతే చాలప్రమాదకరమైన పరిస్థితులేర్పడక తప్పదు.

ఇతర రంగాలలో

ఈ ఒక్క రైల్వే కార్మికులలోనేకాదు ఇలాంటి ఆందోళన అహమ్మదాబాదు బీడీపనివారు, ఇదవరలో జరిగిన జీతాల తగ్గింపు మళ్ళీ భర్తీచేయాలని, జనవరి నుంచి వెయ్యి బీడీలకు నాలుగణాలు చొప్పున అధిక ధరల అలవెన్సు ఇప్పించాలని, ఎవరినయినా పనిలోనుంచి తొలగిస్తే ముందుగా 15 రోజులు నోటీసు యివ్వాలని, ఆందోళన సాగించారు. ఈ కోర్కెలను సాధించడంకోసం ఆరువేలమంది కార్మికులు సమ్మె చేయవలసి వచ్చింది. సమ్మె 8 రోజులు సాగిన తరువాత ప్రొప్రయిటర్లు లొంగివచ్చారు.

తిరుచనాపల్లిలోకూడా బీడీ పనివారు తమ హక్కులను కాపాడుకోవడంకోసం సంఘటిత శక్తిని ప్రదర్శించారు. లోగడ జీతాల తగ్గింపు విషయం జరిగిన పరిష్కారానికి బీడీ ప్రొప్రయిటర్లు భిన్నంగా ప్రవర్తించేసరికి పనివారు సమ్మెకట్టారు, కలెక్టరు జోక్యం

[illegible] 5-8-0 [illegible] పొందడానికి పనివారు [illegible] చేస్తున్నారు.

మలబారులో

[illegible] ఐక్యతా ఫ్యద్యమం ఫలితంగా [illegible] వాత ఆహార సమస్యపై కొనసాగించిన [illegible] ఫలితంగాను కార్మికోద్యమం చాలా బలపడింది. [illegible] సంఘాలు మునుపటికన్నా చాలా బలపడి, [illegible] పనిచేస్తున్నాయి. దీని ఫలితంగా అనేకపోట్ల [illegible] కులు విజయాలు సాధించారు. [illegible] బీడీపని [illegible] మునుపటికన్నా ఎక్కువరేటు సంపాదించారు. [illegible] ఫ్యాక్టరీ యజమానులు బియ్యం, [illegible] నాయిలు డిపోలు పెట్టడానికి అంగీకరించారు. [illegible] ఇలాంటి విజయాలు ఎన్నో వున్నాయి. కార్మికులు తమ సంఘాలను బలపరచుకుంటే కలిగే ఫలితాలకు ఇవి నిదర్శనాలు.

[illegible]లో రాజేంద్ర పట్టుమిల్లు యజమాను[illegible] ఫలితంగా డిసెంబరు 28 నుండి సమ్మె సాగుతూనేవుంది. పనిలోనుంచి తొలగించినవా రందరి[illegible] ముఖ్యంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల[illegible] తిరిగి పనిలోనికి తీసుకోవాలని, యూనియన్ను గుర్తించాలనీ, [illegible] ఇస్తున్న జీతాలకు తమకూ యిప్పించాలనీ పనివారు కోరారు. ఈ కోర్కెలను నిరాకరించడంవల్ల సమ్మె ప్రారంభమయింది. ఈ సమ్మెను భగ్నం చేయడానికి మిల్లు యజమాను[illegible] 300 మంది కార్మిక ద్రోహులను సమకూర్చుకున్నారు. స్థానిక ప్రభుత్వాధికారులు వీరి ఆటలను యథేచ్ఛగా సాగనిస్తున్నారు.

ఉక్కు పనివారల విజయం

కలకత్తాలోని భారతీయ ఉక్కు కంపెనీ [illegible] గత అగస్టునుంచి మాటికి యాభై చొప్పున అధిక ధరల అలవెన్సు, ధాన్యపు డిపోలు, తగిన విమానదాడి రక్షణలు కోరుతూ వచ్చారు. జనవరి 29 వ తేదీ వరకు ఏదీ నెరవేరలేదు. ఇంతలో కలకత్తామీద విమానదాడి వచ్చింది. దానితో [illegible] మరింత తీవ్రమయాయి.

అయినా కార్మికులు గాభరా పడలేదు. వారిని రెచ్చగొట్టడానికి పోలీసులు, పంచమాంగదళంవారు ఎంతో ప్రయత్నించారు. వీటికి జంకకుండా కార్మికులు నిర్భయంగా స్థిమితంగా ప్రదర్శిస్తూ సమ్మె సాగించారు. సమ్మెతప్ప వారికి వేరేదారి లేకుండా చేశారు ఫ్యాక్టరీ యజమానులు. కార్మికుల సంఘటితశక్తి విజయం సాధించింది.

ఇంతవరకు పొందుతూన్న అలవెన్సుకాక, అదనంగా ప్రతి కార్మికుడు నెలకు 5-8-0 అలవెన్సు సంపాదించారు. విమానదాడి హెచ్చరిక జరిగినప్పుడల్లా 0-12-0 ప్రతి కార్మికునికి ఇవ్వాలని, మరొక ఆటంకం కంట్రోలు ధరలకు ధాన్యపు డిపోలు, పక్కా విమానదాడి రక్షణ, అన్నిటినీ సాధించారు.

అవనిగడ్డ

పోస్టుమాస్టరు వింతచర్య

ఫిబ్రవరి 18 వ తారీఖున దివి తాలూకాలోని వివిధ ప్రజా సంస్థల తరపున గాంధీజీని విడుదల చేయాలని కోరుతూ వైస్రాయికి టెలిగ్రాం యివ్వటానికి అవనిగడ్డ పోస్టాఫీసుకు కామ్రేడ్ హమీద్ వెళ్ళాడు. పోస్టుమాస్టరు ఇలాంటి టెలిగ్రాములు తీసికోకూడదని మా రూల్సులో ఉంది గాన తీసికోనని తిరస్కరించాడు. మరునాడు అదే టెలిగ్రామును బందరునుంచి పంపించారు. దేశంలో ఏ పోస్టాఫీసులో లేని రూల్సు యీ పోస్టాఫీసులో ఎక్కడనుంచి వచ్చాయో బోధపడడం లేదు.

హైదరాబాదు సంస్థానంలో నూతన చైతన్యం

[నైజాం సంస్థానంలో నానాటికీ వ్యాప్తిచెందుతూన్న నూతన చైతన్యాన్ని గురించి గతవారం ఒక వ్యాసం ప్రచురించాం. ఈదిగువ వ్యాసంలో ఈచైతన్యం గురించి మరికొంత తెలియగలదు.]

— కామ్రేడ్ చండ్రి రాజేశ్వరరావు

[illegible] జిల్లాలో ఆందోళనచేసి, రైతులకు [illegible] గోధుమలు, [illegible] విత్తనం [illegible] ప్రభుత్వంవద్దనుండి కామ్రేడ్స్ సంపా[illegible].

[illegible] ఆందోళన ఫలితంగా ఒక చౌక [illegible] ప్రభుత్వం తెరిచింది. మరొక [illegible] హిందువులు, మహమ్మదీయులు. సంత [illegible] ఈ విధంగా స్థానిక సమ [illegible] హిందూ మహమ్మదీయ ఐక్యత [illegible].

[illegible] అనే గ్రామంలో కామ్రేడ్స్ కృషి ఫలి [illegible] ఒక మంచినీటి బావి త్రవ్వి [illegible] అనే గ్రామంలో ఒక [illegible] తెరిచింది.

డిటెన్యూల విడుదల

[illegible] మహాజర్లు, వివిధ ప్రజా [illegible] టెలిగ్రాములద్వారా డిటెన్యూల విడుదలకోసం ఆందోళన చేయబడింది. తత్ఫలితంగా [illegible] విడుదల చేయబడినారు.

విద్యార్థి ఉద్యమం

[illegible] సంస్థానంలో విద్యార్థి ఉద్యమం [illegible] జరిగిన కాంగ్రెసు సత్యాగ్రహంతో [illegible] వందేమాతరం గీతం విద్యార్థులు [illegible] అవకాశం లేకపోవడంవలన, హిందూ [illegible] సమ్మెచేసి నాగపూరు విశ్వవిద్యాలయం [illegible] చదివారు. అప్పుడు వచ్చిన పెద్ద [illegible] సరియైన నాయకత్వం లేకపోవుటచే, మత [illegible] పెడ మార్గాలు పట్టింది. [illegible] వ్యాపించింది. మన కామ్రేడ్స్ [illegible] అసోసియేషను అనే హిందూ మహమ్మ[illegible] గూడిన, అభివృద్ధిని కోరే, సంఘం [illegible] ప్రారంభించారు. వందేమాతరం [illegible] శక్తులు అభివృద్ధిని గోరే [illegible] శక్తులైనప్పటికి, వందేమాతరం మొద [illegible] హిందూ మతతత్వ వివాదాలు ఇవ్వబడుటవలన [illegible] విద్యార్థులను ఆకర్షించలేకపోయింది. [illegible] కామ్రేడ్స్ గ్రహించి, వందేమాతరం [illegible] హిందూ-ముస్లింల ఐక్యతను పాడు [illegible] విద్యార్థులలో ప్రచారంచేసి ఒప్పించారు. [illegible] పైవందిన కష్టాలను పోగొట్టే కార్యక్రమం [illegible] సమీకరించ మొదలు పెట్టారు. [illegible] ఫలితం ఉస్మానియా విద్యార్థి యూనియను ఎన్ని[illegible] (1942) కనబడింది. హిందూ విద్యార్థులు, [illegible] లో ఒక ముత్తా, కలిసి అభివృద్ధికోశే [illegible] మహమ్మదీయ యువకుని అధ్యక్షునిగా ఎన్ను[illegible] "స్వాతంత్ర్యం, శాంతి, అభ్యు[illegible] నినాదాలతో గూడిన విద్యార్థి ఉంతాక్రింద [illegible] ముస్లిమ్‌లీగ్ విద్యార్థులు అను [illegible] మహమ్మదీయు, అంజా, కురాను మతగ్రంథం [illegible] పాల్గొన్నారు. అభివృద్ధి పక్షం [illegible] విశ్వవిద్యాలయాధికార్లు [illegible] యూనివర్సిటీ విద్యార్థి యూనియను సంస్థానాధీశుని ప్రత్యేక ఫర్మానాద్వారా సస్పెండు చేయబడింది.

కాలేజి దినోత్సవం జరుగనున్నప్పుడు, యూనివర్సిటీ విద్యార్థి యూనియనుమీద సస్పెన్షను అర్ధరు రద్దుగావించాలని 600 సంతకాలతో మహజరు తయారు చేయబడి. ది విశ్వవిద్యాలయాధికారులు ఇది తెలుసు కొని, విల్యాయన్న యూనియను పండును విద్యార్థులకు తిరిగి ఇచ్చివేసి, అసలు కాలేజి దినోత్సవాన్నే జరపడం మానుకొన్నారు

హైదరాబాదు విద్యార్థి మహాసభ జరుపబడింది. సుమారు 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో మూడవవంతు మహమ్మదీయ విద్యార్థులు. 50 మంది స్త్రీ విద్యార్థినులుగూడ హాజయ్యారు. అఖిల హైదరాబాదు విద్యార్థియూనియన్ ఏర్పరుప బడింది. ఇప్పుడు ఈ సంఘంలో 915 మంది విద్యార్థులు చేరారు. 8 స్కూల్సు కాలేజీలలో ప్రాథమిక సంఘాలున్నాయి. ఇదిగాక 100 మందితో గూడిన మహిళావిద్యార్థి సంఘంగూడ ఉంది. విద్యార్థిసంఘం విద్యార్థుల కోర్కెలేగాక, పఠనామందిరాలు గోడ, వార్తా పత్రికలు, ఉపన్యాసాలు, మొదలైన విజ్ఞాన కార్యక్రమం గూడ తీసుకొని పనిచేస్తున్నది.

విద్యార్థి ఉద్యమంయొక్క ఈ దినదినాభివృద్ధిని చూచి యూనివర్సిటీ అధికార్లు భయపడి, విద్యార్థి ఉద్యమాన్ని అణకట్టడానికి ఈ క్రిందిరూల్సు చేశారు.

(1) రాజకీయసమస్యలనుగూర్చి యూనివర్సిటీలో చర్చించరాదు.

(2) అధికారుల అనుజ్ఞలేనిదే వార్తాపత్రికలకు వ్యాసాలు వ్రాయరాదు.

(3) ఏ రాజకీయసంస్థలోను విద్యార్థులు సభ్యులుగా చేరరాదు.

(4) యూనివర్సిటీలో కరపత్రాలు పంచరాదు.

ఈ నిబంధనలను తొలగించమని విశ్వవిద్యాలయాధికార్ల మీద ఆందోళన జరుపబడుతున్నది. ఇంతేగాక సంవత్సరానికి రెండుసార్లు యూనివర్సిటీ పరీక్షలు ఉండాలని, పరీక్షకేంద్రాలు కనీసం కాలేజీలు ఉన్న మూడు కేంద్రాలలోనైనా స్థాపించవలెనిందని విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు. (ఇప్పుడు స్కూలు ఫైనలు విద్యార్థులతోసహా అందరూ హైదరాబాదు పరీక్షలకోసం రావాలి)

కార్మికోద్యమం

హైదరాబాదు సంస్థానంలో కనీసం బ్రిటిషు ఇండియాలో ఉన్న కార్మిక చట్టాలైనాలేవు. ఏవో కొన్ని రూల్సు మాత్రం చేయబడినవి. ఇట్టి పరిస్థితుల్లో కార్మికోద్యమాన్ని నిర్మించడం ఎంత కష్టమో ఊహించవచ్చు.

నైజాముస్టేటు రైల్వేలో సికిందరాబాదులోని లాలాగూడా వర్కుషాపు చాలపెద్దది. 6000 కార్మికులుంటారు. దీనిలోని ఎలెక్ట్రికు డిపార్టుమెంటులోని వర్కర్సు తమ కష్టాల విచారణకోసం సమ్మెచేశారు. వారికి సానుభూతిగా వర్కుషాపులోని మిగతా కార్మికులు ఫాక్టరీలో ఉండే (Stay in strike) చేశారు. అంతట అధికార్లు వారిని బయటకువెళ్ళగొట్టి, ఇంకఇట్టి సమ్మెలుచేయమని హామీ ఇవ్వమనిఅడిగారు. కార్మికులు నిరాకరించారు. ఆతగవు సుమారు నెలరోజులు సాగింది. యూనియనునాయకులు ముఖ్యమయిన కార్మికులు అరెస్టు చేయబడ్డారు. కార్మికనాయకులు జైలులో ఉన్నసమయములో పంచమాంగదళంవారైన ట్రాట్స్కీయిస్టులు ఈ తగవులో దూరి విధ్వంసకార్యాలు సాగించాలని చూచారు. కాని కామ్రేడ్స్ కార్మికులలో ప్రచారంగావించి, వారిప్రయత్నాలు సాగకుండాచేశారు. చివరకు ప్రభుత్వం లొంగక తప్పలేదు. సమ్మెకాలంలో చాలదిపోలను పెట్టింది. ఈ క్రిందిషరతులలో తగవు ముగిసింది. (1) యూనియన్‌నాయకులను విడుదలచేయుట (2) సమ్మెలో పాల్గొనవారిమీద గాని నడిపినవారిమీదగాని ఎట్టిచర్య గైకొనకుండుట (3) కేసులు ఉపసంహరించుకొనుట (4) కార్మికుల కోర్కెలలో న్యాయమయినవానిని తీర్చుట (5) యూనియను అంగీకరించుట (6) ఇతర కార్మికసమ్మెలకు నైతిక ఆర్థికసహాయం చేయవచ్చును. (7) ఒకనెల జీతం అడ్వాన్సుగాఇచ్చి, 12 వాయిదాలమీద తీసుకొనుట.

సిగరెట్టు కార్మికులు

గోల్కొండ సిగిరెట్టు ఫ్యాక్టరీయజమానులు, కార్మికులు తం లేదనే నెపంమీద ఫ్యాక్టరీ ఆపివేశారు కాగితం సప్లయి చేయమని ప్రభుత్వంమీద వత్తిడి తేబడుతున్నది. చారుమీనారు సిగిరెట్టు ఫ్యాక్టరీలో సమ్మె జరిగి కార్మికులు ఎక్కువ కూలి సంపాదించారు.

అల్విన్ ఫ్యాక్టరీ సమ్మె

చాకులు చేసేఫ్యాక్టరీ కార్మికులు సుమారు 600 మంది 3 నెలలనుండి సమ్మెచేస్తున్నారు. ట్రాట్స్కీయిస్టు గాంగు మొదట ఈ కార్మికులను మోసపుచ్చి సమ్మెకు నాయకత్వం వహించి, అందులో పనిచేస్తున్న కామ్రేడులమీద అపోహలు కల్పించారు. ప్రభుత్వం యొక్క వత్తిడివల్ల మిల్లు యజమానులు రాజీకివచ్చినప్పటికి, ఈ విషయాన్ని ఆ పంచమాంగదళం గాంగు కార్మికులకు తెలియకుండాదాచి రాజీని భగ్నంచేశారు. ఈ విషయం మన కామ్రేడ్స్ కార్మికులలో బహిరంగ పరచి, వారిని యూనియనునుండి వెళ్ళగొట్టి సమ్మెను సక్రమపంథాలో నడుపుతున్నారు.

గృహనిర్మాణ కార్మికులు

ఈ కార్మికుల యూనియను ఏర్పరుపబడింది. సంవత్సరానికి 15 రోజుల శెలవు, జీతం పెంపుదల మొదలయిన కనీస కోర్కెలకోసం ఆందోళన జరుగుచున్నది.

సహకార సంస్థలలో ప్రజలే నాయకత్వంవహించాలి

ఆర్థిక బాధలతో కృంగిపోతున్న రైతాంగానికి తాత్కాలిక పుపశమనానికైనా పుపయోగించవలసిన సహకార సంస్థలు రైతులోకానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి? యీ సంస్థల పరిపాలన ఎలా సాగుతోంది? ప్రభుత్వ వైఖరి ఎలా వుంది? యీ సంస్థలు నిజంగా ప్రజానీకానికి సహకారమిచ్చేవిగా వుండాలంటే యెలా వుండాలి? అనే విషయాలు చర్చించి సహకారోద్యమములో ప్రయోజనకరమైన మార్పులు తీసుకురావాలి అనే అభిప్రాయంతో యీ వ్యాసము వ్రాయబడుతోంది.

స్వార్థపరుల చేతుల్లోనే సహకార సంస్థలు ఎక్కువగా వున్నాయి ప్రాథమిక సంఘము మొదలు రాష్ట్ర సంఘమువరకు స్వార్థపరులతోనూ, పార్టీ కక్షలతోనూ కూడివున్నాయి. సేవాదృష్టితో పనిచేసే వ్యక్తులు అతిస్వల్పము. ఎవరైనా కొద్దిమంది వున్నా, వారికి తొట్టిగ స్థానములేదు అటువంటివారి ఆశయాల బలపరచేవారులేరు.

— కామ్రేడ్ కడియాల గోపాలరావు

పరిపాలన యెలా వుంది? ప్రతి సంఘము ప్రజలందరికి సంబంధము లేకుండా యేదో కొద్దిమంది స్వార్థపరులతో కూడిన ముఠాలోనే కట్టుబడివుంటోంది. ప్రజలందరికి ఆ సంఘములో స్థానము యిస్తే, తమ పదవులకు యెక్కడ ప్రమాదం వాటిల్లునో అని తమ చెప్పుచేతుల్లో వుండే కొద్దిమందికి మాత్రం అప్పులు యివ్వడం జరుగుతుంది. మిగిలిన ప్రజానీకమంతా, సహకారసంస్థలస[illegible]కారాన్ని పొందలేకుండావున్నారు. రైతులు సకాలములో డబ్బు దొరకక వ్యవసాయకపనులలో యిబ్బంది పడడం, ఎక్కువ వడ్డీలకు షావుకార్ల దగ్గర తీసుకురావడం తటస్థిస్తోంది.

ప్రభుత్వ వైఖరి: విభజించి పాలించడమనే సూత్రాన్ని చక్కగా అమలు పరుస్తోంది. సర్వాధికారాలు ప్రభుత్వాధికారులైన రిజిస్ట్రార్ల చేతుల్లోనే వున్నాయి. ఎ త చిన్న కారణాలైనా పురస్కరించుకొని సూపర్‌సీడ్‌చేసే అధికారంవుంది. అందుచే రిజిస్ట్రార్లు లాయలిస్టు గ్యాంగును బలపరుస్తూవుంటారు. లాయలిస్టులు బలపడటానికి అన్ని అవకాశాలు యిస్తారు. యిరుపక్షాలు తమ దయాదాక్షిణ్యాలకెదురు చూచే స్థితిలో వుంచుకుంటారు. ఒక పక్షానికి వ్యతిరేకంగా రెండవ పక్షాన్ని ఆదిస్తూవుంటారు. ప్రజలపై నమ్మకములేని, యిష్టములేని, స్వార్థపరులగు కోఆపరేటివ్ సొసైటీలలోని పెత్తందార్లు రిజిస్ట్రార్లు యిండ్ల చుట్టూ తిరుగుతూ వుంటారు.

కాన్స్టిట్యూషనులో లోపము: ఆఫీసు ఎవరి చేతుల్లో వుంటే వారిదే పైచెయ్యి. ప్రజలందరూ వ్యతిరేకమైనా, పుస్తకాలు చేతుల్లోవుంటే నాటకం ఆడి పెత్తనం చేయవచ్చు.

ప్రజలెలా వున్నారు: ప్రస్తుతం సహకార సంస్థలలోవున్న ప్రజలుకూడా కేవలం డబ్బుతీసుకోవటంతో తృప్తిపడుతున్నారు. పరిపాలనా విషయంలో ఏమీ జోక్యం తీసుకోకుండా పెత్తనం అంతా స్వార్థపరులకే అప్పగించుచున్నారు.

సహకారోద్యమము సక్రమ పంథాలో నడపాలంటే?

1. ప్రజలే పెత్తనం తీసుకోవాలి.
2. స్వార్థపరులను వేరుచేయాలి.
3. కాన్స్టిట్యూషనులో ప్రజల కనుగుణ్యమైన సవరణలు చేయాలి.
4. ప్రభుత్వాధికారుల అధికారాలు తగ్గాలి.
5. అడిగిన వారికి (వ్యక్తి హామీ లేక హామీతో) అందరకు అప్పుయివ్వాలి.
6. ప్రతిగ్రామానికి ఒక సొసైటి, ఒక స్టోర్సు పెట్టాలి.

ప్రజలంతా సహకారరంగములో కమ్యూనిస్టు పార్టీ కృషికి తోడ్పడాలి.

సహకార సంఘాలు నిజమైన సంస్థలుగా అభివృద్ధి చెందడం అవసరం. సహకార రంగంలో పార్టీకక్షలు లేకుండా వివిధపక్షాలమధ్యా, కక్షలమధ్యా ఐక్యత చేకూర్చాలి. ప్రభుత్వాధికార్ల పెత్తనాలకు అవకాశం లేకుండా చేయాలి. ఆహారపదార్థాలకు, యితర అవసర వస్తువులకు కొరతపడి బ్లాకు మార్కెట్టు తలలెత్తుతూ ప్రజలకు అందుబాటులో లేకుండాపోతున్న యీ సమయంలో కోఆపరేటివ్ బ్యాంకులలోనూ, కోఆపరేటివు స్టోర్సులలోనూ, కోఆపరేటివు క్రాప్ లోన్ అండ్ సేల్ సొసైటీలలోనూ, పార్టీ కక్షలు లేకుండా ప్రజాసేవ దృష్టితో, ఐక్యతాభావంతోవుండి పరిపాలన సాగిస్తే ప్రజలకెంతో మేలుచేయవచ్చు. ఈ ఐక్యత కొరకు కమ్యూనిస్టుపార్టీ పాటుబడుతోంది. ఈకృషికి తోడ్పడవలసినదని ప్రజలను, ప్రతినిధులను కోరుచున్నాను.

గాంధీజీ విడుదలకు ★ దేశమంతటా ఆందోళన

[illegible]రాష్ట్రాలలో మాదిరి ఆంధ్రదేశంలో కూడా జాతీయరక్షణకు, జాతీయప్రభుత్వ నిర్మాణానికి, గాంధీజీని విడుదలచేయాలని అన్నివర్గాల ప్రజలు, అన్ని మతాలవారు, అన్ని రాజకీయపార్టీలు, కలిసి ప్రభుత్వం పై [illegible] తీసుకొస్తున్నారు.

కృష్ణా జిల్లా

భారతకమ్యూనిస్టుపార్టీ, బెజవాడ సిటీకమిటీ గావించిన కృషివల్ల వివిధసంస్థల తరపున, వ్యక్తులతరపున సుమారు 1,000 టెలిగ్రాములు వైస్రాయికి పంపించబడ్డాయి. [illegible] సుమారు 100 టెలి[illegible] 22వ తేదీని ఉదయం 9 గంటలకు [illegible] ఆరోగ్యంకొరకు ప్రార్థనలు జరుగుతాయని [illegible]సంఘం వారొక కరపత్రం పంచిపెట్టారు. [illegible] కూడా అచ్చటికి వెళ్ళారు. ప్రార్థన జరిగిన [illegible] ఒక పార్టీసభ్యుని మాట్లాడమన్నారు. గాంధీజీ విడుదలకు ప్రార్థనలు మాత్రమే చాలవని, పురుషప్రయత్నం లేనిదే భగవంతుడేమీ చేయజాలడని, కనుక గాంధీజీని విడుదలచేసి జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించవలసిందని తెలియజేస్తూ వైస్రాయిని [illegible] కోరాలనీ, కామ్రేడ్ ఉపన్యసించారు. వర్తక సంఘంవారు, పుర ప్రముఖులు యిందును ఆమోదించారు. వైస్రాయికి టెలిగ్రాంతో [illegible] బ్రిటిష్ ప్రధానికి, అమెరికన్ అధ్యక్షునికి, [illegible], చైనా అధ్యక్షునికీ, కేబుల్ గ్రాములు కూడా పంపించారు.

ఇదే విధంగా, గుడివాడ పట్టణ కమిటీ (భారత కమ్యూనిస్టుపార్టీ) తరపున, గుడివాడ తాలూకా కమిటీ తరపున, [illegible] గ్రామరైతుసంఘం తరపున, గుడివాడ తాలూకా యువజనసంఘం తరపున, చిన[illegible] గ్రామ రైతుసంఘం తరపున, గుడివాడ [illegible] విద్యార్థిసంఘం తరపున, పెదప్రోలు, [illegible] గ్రామ సంస్థల తరపున, వైస్రాయికి టెలిగ్రాములిచ్చారు. మొగల్రాజపురం, చాటపల్లి, వేములపల్లి, [illegible], తెన్నేరువుపాలెం,గ్రామస్థులు మహజర్లు పంపారు. కృష్ణాజిల్లా రైతుసంఘ సమావేశం, [illegible] తాలూకా రైతుసంఘం, పామర్రు యువజన [illegible], గుడివాడ విద్యార్థిసంఘం, చిన కళ్ళేపల్లి గ్రామ యువజనసంఘం, పెదపాలపర్రు గ్రామ యువజనజనసంఘం కూడా పైవిధంగా తీర్మానాలు [illegible] వైస్రాయికి పంపించాయి. జిల్లా మహిళా [illegible] కార్యదర్శి కాట్రగడ్డ హనుమాయమ్మగారు [illegible] కర్తవ్యాన్ని గురించి హెచ్చరిస్తూ ప్రకటన [illegible].

గుంటూరుజిల్లా

గాంధీజీ ఉపవాసం గుంటూరు పట్టణవాసులందరినీ [illegible]. సుమారు 500 సంతకాలతో వైస్రాయికి మహజరుపంపారు. ఈ క్రిందిసంఘాలు బ్రిటిష్ [illegible] టెలిగ్రాములు పంపాయి. పట్టణ పౌరుల [illegible], పట్టణ కమ్యూనిస్టుకమిటీ, వర్తకసంఘం, [illegible] సంఘం, విద్యార్థిసంఘం, మహిళాసంఘం, యువజనసంఘం, మెడికల్‌అసోసియేషన్. గుంటూరు [illegible] పాకలపాడు, పెదకూరపాడు, రుద్రవరం, [illegible] కమ్మెలపాడు, మాదల, గ్రామాలనుండి టెలిగ్రాములు పంపబడ్డాయి. బాపట్లతాలూకా కమ్యూనిస్టు [illegible], యువజన సంఘం, పట్టణ విద్యార్థిసంఘం [illegible] టెలిగ్రాములు ఇచ్చాయి. రేపల్లెలో పౌరులు [illegible] టెలిగ్రాములు ఇచ్చారు. 110 మంది సంతకాలతో [illegible] పంపారు. పొన్నెకల్లు, తాడికొండ [illegible] గ్రామ మహిళాసంఘాల తరపున కూడా టెలిగ్రాములిచ్చారు. దోనేపూడి గ్రామరైతు సంఘం తరపున మరొక టెలిగ్రాం పంపబడింది.

నర్సారావుపేట పట్టణంలో కమ్యూనిస్టులు, కాంగ్రెసువాదులు, కలిసి గాంధీజీ విడుదలను కోరుతూ ఒక మహజరుపై సుమారు 1000 సంతకాలుచేయించి పంపారు. వారిలో లాయర్లు, విద్యాధికులు, అన్ని కులములవారు, మతాలవారు, ఉన్నారు పట్టణ ముస్లిం లీగ్ కార్యదర్శి, ఇంకా చాలామంది మహమ్మదీయులు, దీనిపై సంతకం చేశారు. వైస్రాయికి పురజనులందరి తరపున టెలిగ్రాము పంపారు. కామ్రేడ్ బ్రహ్మానందం మహజరుపై సంతకాలు చేయించుతూ 22వ తేదీ సాయంకాలం మునిసిపల్ పార్కువద్దకు వచ్చేసరికి పోలీసులు మహజరు కాగితాలనులాక్కొని, పోలీసు స్టేషనుకు తీసుకెళ్ళి అక్కడ నానాదుర్భాషలు మాట్లాడారు. కొంతసేపైన తరువాత విడిచిపెట్టారు. పేటపాలెంలో యువజన, రైతు, చేనేత పారిశ్రామిక సంఘాల తరపున యువకులు 4 దళాలుగా ఏర్పడి, గాంధీజీవిడుదలను గురించి 600 సంతకాలతో మహజరును వైస్రాయికిపంపారు. తరువాత బ్రిటిష్‌ప్రధానికొక కేబిలు, వైస్రాయి కొక టెలిగ్రాం పంపారు. ఇందుకైన ఖర్చులకు ప్రజలవద్ద దమ్మిడీ మొదలు పావలా వరకు మొత్తం రు. 10-5-6 వసూలు చేయబడింది. నర్సాయపాలెం గ్రామ రక్షణ సంఘం, గ్రామ రైతు సంఘం, యువజన సంఘాలతరపున వైస్రాయికి టెలిగ్రాం, 200 సంతకాలతో మహజరు, పంపించబడ్డాయి.

గుంటూరుజిల్లా రైతుసంఘ సాధారణ సమావేశంలోను, గుంటూరు పట్టణవిద్యార్థిసంఘ యాజమాన్యాన వివిధలాడ్జిలలో జరిగిన సమావేశాలలోను, బాపట్ల విద్యార్థిసంఘ సాధారణ సమావేశంలోను, చినపాలెం గ్రామస్థుల సభలోను, వినుకొండలోను జరిగిన హిందూ-మహమ్మదీయ పౌరుల సమావేశంలోను, రేపల్లె తాలూకా వ్యవసాయకూలీసంఘ వర్కర్ల సమావేశంలోను, నర్సారావుపేట పురపాలక సంఘంలోను, పల్లెకోన గ్రామ మహిళాసంఘంలోను, గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానాలు గావించబడ్డాయి. వినుకొండ పట్టణయువజనసంఘం తరపున, కుట్టుపనివారల సంఘం తరపున, వైస్రాయికి టెలిగ్రాంలు పంపారు.

తూర్పుగోదావరి

గాంధీజీని, తదితర కాంగ్రెసు నాయకుల్నీ, తక్షణమే విడుదలచేసి, జాతీయ రక్షణకొరకు జాతీయ ప్రభుత్వాన్ని యేర్పరచ వలసినదని కోరుతూ, వైస్రాయికి యీ క్రింది సంస్థల తరపున టెలిగ్రాంలు పంపారు: తూర్పుగోదావరిజిల్లా రైతు సంఘం, కొత్తపేట తాలూకా కమిటీ (కమ్యూనిస్టు పార్టీ), రాజమండ్రి మ్యునిసిపల్ కార్మికసంఘం.

పశ్చిమ గోదావరి

ఆచంట, పందిళ్ళపల్లి, గ్రామస్థులు గాంధీజీ విడుదలను కోరుతూ వైస్రాయికి టెలిగ్రాములు పంపారు. పాలకొల్లు విద్యార్థిసంఘ కార్యనిర్వాహకవర్గం ఇట్టి తీర్మానాన్ని ఆమోదించి, పంపింది.

నెల్లూరుజిల్లా

భారత కమ్యూనిస్టుపార్టీ గూడూరు కమిటీ, గూడూరు డివిజన్ మైకా పనివారల యూనియన్, గూడూరు యువజన సంఘం, యంగ్మెన్సు అసోసియేషన్, ఆర్యవైశ్య యువజన సంఘం, గూడూరు వర్తక సంఘం, ఇతర సంఘాలు, వైస్రాయికి 10 టెలిగ్రాములిచ్చాయి. బ్రిటిష్ ప్రధాని కొక కేబిలు పంపబడింది.

రాయలసీమ

చిత్తూరు, కర్నూలు జిల్లా రైతుసంఘ సాధారణ సమావేశాలలోను, కప్పలదొడ్డి గ్రామ యువజన-రైతు సంఘాల సమావేశాలలోను, రామసముద్రం యువజన సంఘ సమావేశంలోను, గాంధీజీ విడుదలను కోరుతూ తీర్మానాలు గావించబడ్డాయి. కర్నూలులో కమ్యూనిస్టుపార్టీ కమిటీ యాజమాన్యాన 1000 సంతకాలతో కూడిన ఒక మహజరును పౌరుల తరపున ఒక టెలిగ్రామును, వైస్రాయికి సంపించారు.

ఏడుకొండల వెంకన్న మహాత్మ్యం

రైతు లిప్పుడు రిక్షాలు లాక్కొంటున్నారు

"రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, కడప, జిల్లాలలో సస్యాలు చిక్కిచికి, కరువుగొట్టినట్లుగా వుంటాయి; మోయిర్‌గారు చెప్పినట్లు "సర్వభక్షకురాలైన మేకకుకూడా అగడ్డి తింటానికి భయమే," అని ఈనాడు జిల్లాకలెక్టరుగావున్న సత్యనాథన్, ఐ. సి. యస్, గారు 1935 లోనే వ్రాశారు. మొన్నను ఆ ప్రాంతాలను చూడ్డనుగదా, సత్యనాథన్ గారు చెప్పినదాంట్లో అవగింజంతైనా అతిశయోక్తిలేదు.

రాయలసీమలో చాలా ప్రాంతాలలో ఇప్పటికే పశుగ్రాసం లేకుండా ఉంది. ఫిబ్రవరి 2వ వారం సీజన్ రిపోర్టు ప్రకారం కర్నూలుజిల్లాలో "మీటిమేత కొన్ని ప్రాంతాలలో సామాన్యంగా దొరుకుటలేదు;" బళ్ళారి జిల్లాలో "మీటిమేత సామాన్యంగా బహు తక్కువగా వున్నది"; అనంతపురం జిల్లాలో "మీటిమే తలరుదు"; కడపజిల్లాలో "మూడు తాలూకాలలోను, ఒక సబ్ తాలూకాలోను మినహా, తక్కిన తాలూకాలలో మీటిమేత దొరుకుతుంది"; చిత్తూరు జిల్లాలో "మీటిమేత దొరుకుతుంది" డిసెంబరు ఆఖరు రోజులలో గూడా, సీజన్‌రిపోర్టు ప్రకారం స్థితి ఇదే విధంగావుంది. కాని ప్రభుత్వంగాని, జమీందార్లుగాని ఏమి చేశారు?

పారెస్టు బాధలనుగూర్చి ప్రత్యేకంగా కొత్తగా చెప్పేవేమీలేదు. ఆ బాధలు అడవుల పక్కనున్నవారికే తెలియాలి, ఆ ఏడుకొండల వెంకటేశ్వర్లుకే తెలియాలి, సరిగ్గా పట్టాభూముల గట్లవరకు, ఒక్కొక్కప్పుడు పట్టా భూములలోకికూడా, రిజర్వులైను ఉంటూ వుంటుంది. పంటలకు జింకలు, పందులు మొదలయినవాటి బాధ; పశువులకు పులులు, మేకొలు, మొదలయినవాటి బాధ; మీటి నేమన్నచేస్తే రైతులకు జమీందార్లు, ఫారెస్టుడిపార్టుమెంటువారిబాధ. ఎటొచ్చి చెదేది రైతు ఉన్న పశువులనన్నిటిని అడవి జంతువులపాలు జేసి, పాగులను క్షౌరంజేసుకొని, మద్రాసులో రిక్షాలు లాక్కుంటున్నారు.తిరుపతివెంకటేశ్వరస్వామి వారి రైతుభక్తులు. కంభం తాలూకాలో పుల్లరి రద్దుకై రైతులాందోళన జేస్తుంటే, మదారుపల్లె గ్రామంలో పారెస్టు కేను: అదిమూర్తిఃల్లెలో పశువులనుదొడ్డిలో పెట్టి రు. 98 లను బందె విధించారు. ఆందోళనపై రు 58 కి తగ్గించారు.

కళ్యాణదుర్గం తాలూకాలో కొన్ని గ్రామాలలో నిరుడూ, ఈ ఏడూకూడా వర్షాలులేక, ఎక్కడా గడ్డే పట్టలేదు. తాశీల్దారువద్దకు పోయి, దక్షిణాన వున్న గడ్డిని అడుగుతే పశువులను బులిటరీకి అమ్మండి అని సలహాయిచ్చాడు. అవునట ప్రపంచ ఖ్యాతిగన్న పుంగనూరు తాలూకాలోని రామసముద్రం, ముత్తుకూరు పిర్కాలలో ఈ ఏడాది చుక్కవర్షమైనా పడలేదు. మీటిమేతా లేదు; చేంగడ్డీ లేదు. అయినా, పారెస్టు తెరవలేదు, పుల్లరి మాత్రం [illegible] చేస్తూనేవున్నారు జమీందారు పౌర. గ్రామ[illegible] లకు, కూడా 3 అణాల పుల్లరి. కొన్ని [illegible] రైతులు గొర్రె ఈ పుల్లరికి కొన్ని గొర్రెల[illegible] కట్టడం మానివేశారు. అయినా తిరిగి [illegible] ఏడు కొన్ని గ్రామాలలో పుల్లరి వసూలు [illegible].

గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్లు [illegible] ఏడుస్తుంటే, పశువులుకూడా లేకుండాపోయే పరిస్థితి కల్గుతున్నాయి. మనం 'మైసూరు ఎద్దులు' అని [illegible] పోయేవి పుంగనూరు ఎద్లే. ఇప్పుడవి అనేకం [illegible] రులో కసాయి దుకాణం కొనుమని [illegible] కోడెలు ప్రశస్తమట. అవే ఎక్కువగా పరలోకయాత్ర చేస్తున్నాయి. ఇదంతా మిలిటరీ కని [illegible] మైసూరు, రాయలసీమలవిండా అడవి మృగాలు [illegible] లనిసన్ని వుండగా రైతుల జీవనాధారాలైన గిత్తలే కావలని వచ్చాయా ఈ కసాయికత్తులకు;

తిరుపతి వెంకన్న చల్లని చూపులు [illegible] ల్లోని పర్సుమీదనేగాక, రైతుల ఫ్రీలమెళ్ళలోని నల్లపూసలపైకూడా పడుతున్నాయి. దేవస్థానంలో శిస్తు యకరానికి రు 75/- రు 79-12-0 [illegible] వున్నది అయినా కరుణా సముద్రుడగు దేవుడికి శిస్తు ఎంతవచ్చిందా అనే ధ్యాసేగాని, రైతు భూస్వాములు సర్వే సెటిల్మెంటు లయినాయా అన్న ఊసే లేదు. ఎంతో రైతుల ఆందోళనపై చివరకు సెటిల్మెంటును అంగీకరించాడా దేవుడు. సెటిల్మెంటుస్థాపన చేయబడ్డది. పసలీ 52 శిస్తులు కట్టండి; సెటిల్మెంటు చేస్తాం అన్నారువారు. రైతులు కట్టారు. కాని, స్థాపు మాత్రం కదలలేదు, మెదలలేదు. తిరిగి ఈ పసలీ శిస్తులు కట్టండి, సెటిల్మెంటు ఎంతసేపు అంటున్నాడు ఆ దేవుడు.

రాయలసీమ రైతులు మేల్కోవాలి. వారి ఆహార సమస్యతోబాటు, పశువులమేత సమస్యపైకూడాఆందోళన చేయాలి. రిజర్వులైను ఊరికి 3 మైళ్లదూరంలో వుండాలని, మూత రిజర్వులను తెరవాలని, పుల్లరి రద్దుచేయాలని, కట్టె, కలప, ఆకు, వైగైరా తెచ్చుకోనివ్వాలని ఆందోళన సాగించాలి. నందికుట్కూరు తాలూకా నెలుగోడు ప్రాంతంలో రైతుల ఆందోళన వల్ల కట్టెమోపుల మచితంగా తెచ్చుకోనిస్తున్నారు. కోయిలకుంట్ల ఫిర్కాలో ఆందోళన చేయగా కొంత రిమిషన్ ఇచ్చారు. పుంగనూరు ఎస్టేటులో పేకట పుల్లరి విషయంలో రైతు సంఘమే నెగ్గింది. ఈ విధంగా సంఘీభావంతో నిర్మాణయుక్తంగా ఆందోళన చేయవలసిన అవసరం ఎంతైనావుంది. ఇందుకు గామ వెంటనే ప్రతిగ్రామంలోనూ రైతు సంఘాన్ని ఏర్పర్చి పనిప్రారంభించాలి.

కామ్రేడ్ నండూరి ప్రసాదరావు

★

పదవోయ్ ముందుకు —

పదవోయ్! ముందుకు పదవోయ్॥
ప్రపంచ శాంతిని
ప్రజాస్వామ్యమును
ప్రతిష్ఠించుటకు॥ పదవోయ్॥
శస్త్రము లేటికి
అస్త్రము లేటికి
ఐకమత్యమే
అందరి బలమోయ్॥ పదవోయ్॥
ఆకాశంబే
అగ్ని కురుపనీ
మృత్యుదేవతే
నృత్యముచేయనీ॥ పదవోయ్॥
చెండకత్తుల్లు
చీల్చిచెండనీ
తుపాకిగుండ్లే
దూసుకుపోనీ॥ పదవోయ్॥
తలుకుకత్తులు
మిణుగుపాకులు
గుచ్చుకుపోనీ
చొచ్చుకుపోనీ॥ పదవోయ్॥
రక్తపుధారల
రమ్యయుషస్సులో
అమల కాంతులతో
అరుణోదయమగు॥ పదవోయ్॥
రక్తవసంతం
రమణీయోత్సవ
సంబరంబున
చరియించుటకై॥ పదవోయ్॥
ప్రపంచశాంతి ప్రజాశక్తి
వష్యగిరిక దివ్యదీపిక
వెలవెల్లుటకు
వెలుగొందుటకు॥ పదవోయ్॥

— కర వేంకటసత్యనారాయణ

[illegible] జిల్లాల్లో రైతుసంఘ సమావేశాలు

కయ్యూరు కామ్రేడ్స్‌పట్ల సర్వత్ర సానుభూతి

[illegible]

రైతుల యిబ్బందులూ, పసుపు ఆయకట్టుకు నీరు సప్లయి మొదలగు విషయాలమీద తీర్మానాలుచేశారు.

నెల్లూరుజిల్లా రైతుసంఘం నూతన సాధారణ సభ్యుల సమావేశం

ఫిబ్రవరి 20 తారీఖున నెల్లూరు జిల్లా రైతుసంఘం నూతనసభ్యుల సమావేశం నెల్లూరులో జరిగింది. 58 గురు సభ్యులు హాజరయారు. రాష్ట్ర రైతుసంఘ ప్రతినిధి కామ్రేడ్ నండూరి ప్రసాదరావు అధ్యక్షత వహించారు.

ఈక్రిందివారు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుడు: కాకుటూరు సీతారామిరెడ్డిగారు; కార్యదర్శి: వి. శంకరయ్యగారు; సంయుక్త కార్యదర్శులు: వకులాభరణ అప్పలాచార్లు, వి. శేషయ్యగార్లు.

కార్యవర్గం: (1) వీరం రామనాథం, (2) తె. కాశప్ప, (3) సి వి సుబ్బయ్య, (4) యర్రం రెడ్డి రంగారెడ్డి, (5) టి చంద్రశేఖర రెడ్డి (6) బొన్నా వెంకటశెట్టి, (7) వి. వి కృష్ణయ్య, (8) వి వి. సుబ్బారావుగార్లు. అ॥ భా॥ రైతు మహాసభకు 8 మంది ప్రతినిధుల నెన్నుకున్నారు.

యుద్ధ పరిస్థితులమూలంగా గ్రామ ఆర్థిక జీవితం తలక్రిందులై రైతుల స్థితిగతులు ఘోరంగా ఉన్న సమయంలో, రైతు ఉద్యమాన్ని విచ్ఛిత్తి చేయపూనుకొని దుష్ప్రచారాని కొడిగట్టిన రామానాయుడు ముఠా చర్యను యీ సమావేశంలో ఖండించారు. వెంకటగిరి ఎస్టేటుకో రైతులు అనాదినుంచి అనుభవించు హక్కులకు వ్యతిరేకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఫారెస్టు ఆక్టును అమలులోకి తీసుకురావద్దని ప్రభుత్వానికి తెలియజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విరివిగా చౌకడిపోలు ఏర్పాటు చేయించాలనీ, కిరోసిన్ విరివిగా సప్లయి చేయించాలనీ కలెక్టరుగారిని కోరారు. జమాబందీల సమయంలో రైతుల యిబ్బందులు తీర్చుటకు ప్రయత్నించాలనీ, ఆహార పదార్థాల కరువు నివారణకూ అధికోత్పత్తి ప్రోత్సాహానికీ సంఘాలను ప్రతి గ్రామాన స్థాపించాలనీ.

జలాధారాల మరమ్మతు విషయమై జమీందారుకు, ప్రభుత్వానికి విన్నవించుకున్నా - ఫలితం శూన్యమైతే. నోటీసు ఇచ్చాక, రైతులంతా కలిసి జలాధారాలను మరమ్మతు చేసికొని ఆ ఖర్చును శిస్తులమంది చెల్లపెట్టుకోవాలనీ తీర్మానించారు.

ఈ సంవత్సరం వకాలంలో వర్షాలు లేకపోవటం చేత మాగాని. మెట్టపైరులు కూడా - చాల ప్రాంతాల్లో సరిగా పండలేదు. కాబట్టి ఆ ప్రాంతాల్లో శిస్తు రెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

గూడూరు తాలూకా రావూరులో అధికాహారోత్పత్తికి అనాధీన భూముల్ని సాగుకు మంజూరుచేసి, సాగు చేసికొన్న తర్వాత శిస్తులు వసూలు చేయ చూస్తున్నారు. ఈ సంవత్సరం పదరు భూముల్లో ఖర్చులకు సరిపడే ఫలసాయంకూడా రాలేదు. కాబట్టి శిస్తులు వసూలుచేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

చిత్తూరు జిల్లా రైతు సంఘం

చిత్తూరు జిల్లా రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశం పుంగనూరులో ఫిబ్రవరి 16 వ తారీఖున ఆర్. వరసింహారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. అఖిల భారత కిసాన్ సభకు 6 గురు ప్రతినిధులను ఎన్నుకున్నారు. అధ్యక్ష స్థానానికి బంకిం ముఖర్జీగారిని సూచించారు.

ఈక్రిందివారిని కార్యవర్గసభ్యులుగాఎన్నుకున్నారు.

అధ్యక్షుడు — ఆర్. వరసింహారెడ్డిగారు
ప్రధాన కార్యదర్శి—ఆర్. యం. రత్నంగారు
సహాయకార్యదర్శి—వి. శ్రీనివాసరావుగారు

సభ్యులు:—(1) ఇ. గోవిందప్పనాయుడు (2) పి. గోవిందరెడ్డి (3) కె. సుబ్బారావు (4) కె. వరకు రామయ్య (5) టి వెంకటరమణ (6) యం. వాసుదేవరెడ్డిగార్లు

జిల్లా రైతుసంఘ కార్యాలయాన్ని తిరుపతిలో ఉంచటానికి తీర్మానించారు.

రెడార్మీ విజయాల నభినందిస్తూ వెంటనే యూరపులో రెండో రంగం తెరవాలని ఒక తీర్మానమూ, ఆహార సమస్యవల్ల ప్రభుత్వ మవలంబిస్తున్న చర్యను ఖండిస్తూ వెంటనే ప్రజారక్షణ సంఘాలను ప్రతి గ్రామాన స్థాపించాలని ఒక తీర్మానమూ, ఉత్తర సర్కారుల్లోని దావ్యం క్షామ పరిస్థితులతో అల్లాడుతున్న రాయలసీమ ప్రజలకు సరఫరాచేసిన తర్వాతనే ఇతరచోట్లకు పంపాలిందని కోరుతూ ఒక తీర్మానమూ తీర్మానించారు.

తిరుపతి దేవస్థానోద్యోగులు రిమిష నివ్వకుండా రైతులవద్ద వసూలుచేస్తున్న శిస్తుల పద్ధతిని ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు.

కర్నూలు జిల్లా రైతు వర్కర్ల సమావేశం

ఫిబ్రవరి 12 వ తారీఖున జిల్లా రైతుసంఘ వర్కర్లు నంద్యాలలో సమావేశం కావల్సింది. కాని ప్రభుత్వం 144 వ సెక్షను జారీ చేయటంవల్ల 14 వ తారీఖున కృష్ణంచెట్టిపల్లెలో సమావేశమయ్యారు. జిల్లా రైతు సంఘాన్ని ఆర్గనైజు చేయటానికి యీ క్రిందివారిని ఆర్గనైజింగు కమిటీగా ఏర్పాటు చేశారు. (1) వి రామశాస్త్రి (కార్యదర్శి) (2) జయరామిరెడ్డి (3) ఎ. మదర్శనవర్మ (4) బెల్లంకొండ వెంకటరంగయ్య (5) షేక్ మస్తాన్ సాహెబ్‌గార్లు.

అఖిల భారత రైతు సభకు ముగ్గురు ప్రతినిధుల్ని ఎన్నుకున్నారు. ఉరికంబాలకు గురికానున్న కయ్యూరు కామ్రేడ్స్‌కు జోహారు లర్పించారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రైతుల నెదుర్కొంటున్న ఆహార సమస్య మొదలగువాటిని పరిష్కరించుటకు రైతు సంఘాలు ఎంతగానో కృషి చేయాల్సియుండ వాటిని రద్దుపర్చి అఖిల భారత రైతు సంఘంతో విడిపోయిన రంగాముఠా చర్యను తీవ్రంగా ఖండించారు.

పిఠాపురం తాలూకా రైతు సంఘ ఎన్నికలు

ఫిబ్రవరి 14 వ తారీఖున జరిగిన పిఠాపురం తాలూకా రైతు సంఘ సాధారణ సమావేశంలో ఎం. వెంకటాప్రిజగార్ని అధ్యక్షులుగనూ, టి. వి. టి. వంతులుగార్ని కార్యదర్శిగను, వి. కృష్ణమాచారిగార్ని సహాయ కార్యదర్శిగను మరి ఆరుగుర్ని కార్యవర్గ సభ్యులుగనూ ఎన్నుకున్నారు.

బెజవాడ తాలూకా రైతు సంఘం

బెజవాడలో కిలారు శివరామ కృష్ణయ్యగారి అధ్యక్షతను ఫిబ్రవరి 20 వ తారీఖున తాలూకా రైతు కార్యవర్గ సమావేశం జరిగింది.

కిరసనాయిలు లేక ప్రజలు చాల యిబ్బంది పడుతుండే కిరసనాయిలు అమ్ముటకు లైసెన్సు పొందిన వర్తకులు అక్రమాలు జరుపుతున్నారు. కాన ప్రజలకు విరివిగా కిరోసిన్ సప్లయి చేయాలనీ, అక్రమంగా ప్రవర్తించిన కారణాన గ్రామస్థులచే అధికారుల దృష్టికి తేబడ్డ లైసెన్సుదారులపై తగు చర్య తీసికోవాలనీ తాశీల్దారుగారికి తెలియజేశారు.

మాతృదేశ దాస్య విముక్తికై అద్వితీయమైన త్యాగంచేసిన కయ్యూరు కామ్రేడ్సుకు అభివందనాలందచేశారు.

పసుపు తోటలకు నీటి కరువు

రేపల్లె తాలూకాలో సుమారు 5 వందల యకరాల పసుపు తోటలున్నాయి. మార్చి 15 వరకు నీళ్లందించేనే గాని యీ తోటలు పండవు. కాని పి. డబ్ల్యు డి. వారు ఫిబ్రవరి 16 కే కాలవలు కట్టివేశారు. ఇప్పుడే పసుపు బాగా ఊరే తరుణం. యీ సమయంలో నీళ్లు లేకపోతే ఒక్క పసుపుకొమ్ము కూడా యింటికిరాదు. 500 యకరాలలోని పసుపూ మట్టిపాలౌతుంది. కాబట్టి మార్చి 15 వరకూ పసుపు తోటలకు నీళ్ళు పూర్తిగా సప్లయి చేయాలని రేపల్లె తాలూకా రైతు సంఘ ఆర్గనైజరు ఎ. లక్ష్మీనారాయణగారు తెలియజేస్తున్నారు.

★ అవీ - ఇవీ ★

బెజవాడలో ఫిబ్రవరి 19 వ తారీఖున మానికొండ సూర్యావతిగారి అధ్యక్షతను కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యవర్గం సమావేశమైంది.

పాడు క్షయవ్యాధిచే బాధపడుతూకూడ మహిళా ఉద్యమంపై అభిమానాన్ని చూపుతూ అకాలమరణానికి పాల్పడ్డ సోదరి మద్దుకూరి వెంకటసరసమ్మగారి మరణానికి యీ సమావేశంలో సంతాపం వెలిబుచ్చారు.

వి. శకుంతలాదేవిగారు పంపిన రాజీనామాను గురించి యీ క్రింది తీర్మానం చేశారు.

"రెండు సంవత్సరాలనుంచి కార్యవర్గ సభ్యురాలుగా ఉంటూ, గత సంవత్సరం జరిగిన పది మీటింగుల్లోనూ రెండు మీటింగులకూ, యీ సంవత్సరం యింతవరకు జరిగిన ఎనిమిది మీటింగులోనూ ఒకే ఒక మీటింగుకూ హాజరై, సంఘ కార్యక్రమాన్ని ఏమాత్రము నిర్వర్తించక పోవటమటుంచి, సంఘంపై వ్యతిరేక ప్రచారానికికూడా ఒడిగట్టిన కొండలపాటి శకుంతలాదేవిగారి చర్యను యీసమావేశంలో తీవ్రంగా గర్హించారు.

సంఘంపై లేనిపోని నిందలువేసి దుష్ప్రచారం సాగిస్తున్న యీమె చర్యలు సంఘ విచ్ఛిత్తికే దారితీస్తాయనీ, సంఘ నిబంధనల నుల్లంఘించి సంఘం మెడ అపచారం చేస్తున్న యీమెకు సంఘంలో స్థానముండకూడదనీ అభిప్రాయపడుతూ ఆమె పంపిన రాజీనామాను ఏకగ్రీవంగా అంగీకరించారు.

కయ్యూరు కామ్రేడ్సుకు అభివందనాలు

కృష్ణాజిల్లా వ్యవసాయ కూలీ సంఘం, మహిళా సంఘాలవారు ఉరిశిక్షలు విధించబడ్డ కయ్యూరు కామ్రేడ్సుకు వారి ఆదర్శ దేశసేవను కొనియాడుతూ జోహారులు పంపించారు.

రేపల్లె తాలూకాలో వ్యవసాయ కూలీల ఆదర్శకృషి

రేపల్లె తాలూకాలో వ్యవసాయకూలీ సంఘం స్థాపించి ఆరు నెలలయింది. బంజరు భూముల్ని బీదలు సాగు చేసుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత తాలూకాలోని 12 వేల యకరాల బంజర్లలోనూ 11 వందల యకరాలు కూలీలకు సాగుకిచ్చేటట్లుగా కూలీసంఘం కృషిచేసింది. ఈ వ్యవహారం చూచేసరికల్లా - స్థానికాధికారులకూ, భూస్వాములకూ కన్నుకుట్టింది. అభ్యంతరాలు పెట్టారు. చివరికి 440 యకరాలు మాత్రం కూలీలకు దక్కింది. యీభూమిలో కూడా కొంతభాగానికి నీరుసప్లయి సరిగా లేకపోవటంచేత పంటపండనేలేదు.

చోడాయిపాలెం, బొబ్బర్లంక, పెద్దపేట, చింతూరి, ఇసుకపల్లి గ్రామాల్లో కూలీలంతా సమిష్టిగానే సాగు చేసుకున్నారు. సమిష్టిగానూ, వ్యక్తిగతంగానూ కూడ సాగుచేసినమొత్తం భూమిలో పోటుందిలోగా వెయ్యి బస్తాల ధాన్యం పండింది. కూలీ సంఘపు యీ కృషి వల్ల వ్యవసాయ కూలీలలో ఒక కొత్త ఉత్సాహం రేకెత్తింది. పంటలు బాగా పండిన ప్రదేశాలలో కొన్ని చోట్ల కూలీలను బెదరించి కొంతభాగం కాజేయాలని స్థానికాధికారులు తంటాలు పడ్డారు. వీరోచ అంతలో ఇలాగే జరిగితే మన కామ్రేడ్స్ రైతుకంటగా నిలచి సాయపడ్డారు.

పుప్పాడి గ్రామంలో ఒక కూలీ స్త్రీ 60 సెంట్ల బంజరు భూమిని 15 సంవత్సరాలనుంచి సాగుచేసుకొంటోంది. ఈ సంవత్సరం తీరా పంట ఫలసాయాని కొచ్చేసరికల్లా స్థానికాధికారి పెరు కోసుకోవద్దని నోటీసిచ్చారు. పైరు వేసుకొన్న స్త్రీని ఇంకా ముగ్గురు కూలీలను అరెస్టు చేశారు. కేసులు బనాయించారు. తాశీల్దారుకూ, డిప్టీకలెక్టరుకు, జిల్లా కలెక్టరుకూ చెప్పుకున్నప్పటికీ వల్లరు ముద్దాయీలమీద చార్జిషీట్ పెట్టారు. స్థానికాధికారుల ఇలాంటి పనుల్ని అరికట్టకపోతే యుద్ధకృషి కవసరమైన పనులకే అత్యంతరం కల్గుతుందని హెచ్చరిస్తూ తాలూకా వ్యవసాయ కూలీ ఆర్గనైజరు కుడిలిపూడి సత్యనారాయణగారు వ్రాస్తున్నారు.

అరెస్టులు

తణుకులో విజ్ఞానసమితి కార్యదర్శి శ్రీ వకానేని రమేశ్వరరావుగారిని అఖిలభారత రైతుసంఘం ఆంధ్రశాఖలో సభ్యులను చేర్చుచుండగా స్థానికపోలీసులు ఫిబ్రవరి 21 వ తారీఖున అరెస్టుచేశారు.

దాచేపల్లెలో ఫిబ్రవరి 15 వ తారీఖున కామ్రేడ్ కె. సుబ్బారెడ్డిని అరెస్టుచేసి గురజాలస్టేషనుకు తీసికెళ్ళారు, వారియిల్లుకూడా సోదాచూచారు.

కాంగ్రెసు - లీగు ఐక్యతకు

గాంధీజీ విడుదల అత్యవసరం

లీగు పత్రికాభిప్రాయం సింహావలోకనం

మహాత్మాగాంధీ ఉపవాస వ్రతాన్ని గురించి ఉర్దూపత్రికలు ప్రకటించిన భావాలను సింహావలోకనం చేస్తూ కామ్రేడ్ సజ్జద్‌జహీర్ ఇలా వ్రాశారు:

"ఇలాంటి సమస్యపైని ఇదివర కెప్పుడూ ఇ తమంది ముస్లింలీగువారి అభిప్రాయం సమీకరింపబడలేదు."

బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ముస్లింలీగ్‌పార్టీ, గాంధీగారిని బేషరతుగా విడుదల చేయవలసిందనే తీర్మానాన్ని బలపరచింది. మదరాసురాష్ట్ర ముస్లింలీగ్ కార్యదర్శి, స్టేటుకౌన్సిల్ సభ్యుడయిన హాజీ మహమ్మద్ హుస్సేన్‌గారు, ఇలాంటి అభిప్రాయాన్నే ప్రకటించారు. గాంధీగారు విడుదల కావడమే తమ కోరిక అని సంయుక్త రాష్ట్రంలో బాధ్యతగల లీగు నాయకులు ప్రకటించారు. ముస్లింలీగుకు సంబంధించిన పత్రికలన్నీ ఇలాంటి భావాన్నే కనబరిచాయి. దీనంతటిని బట్టిచూస్తే ముస్లిం లీగు ప్రస్తుతం ఎటు మొగ్గుతూవుందో స్పష్టంకాగలదు.

మహాత్ముని ప్రాణాంతే ప్రమాదం రాగల పరిస్థితు లేర్పడినందుకు ఉర్దూ పత్రికలన్నీ - లీగుపత్రికలతో సహా-ఎ.తో ఆందోళన కనబరుస్తున్నాయి.

ఢిల్లీలో ముస్లింలీగు దినపత్రికఅయిన "అంజామ్" ఫిబ్రవరి 14 వ తేదీని ఇలా వ్రాసింది:

"మహాత్ముని ఉపవాసవార్త మా కెంతో హృదయతాపం కలిగించింది. వారికేలాంటి ప్రమాదం కలుగకుండా ఉండగలదని మా ఆశ. వారికీ మాకూ ఎన్నయినా విభేదాలుండవచ్చును. కాని మా హృదయాంతరాళాల్లో వారియెడ ఎంతో ప్రేమ, అభిమానం మాకున్నాయి."

గాంధీజీని కాపాడాలి

లాహోరు లీగు దినపత్రిక "ఖిలాఫత్" ఇలా వ్రాసింది:

"ముస్లిముల భావాలు అందరికి తెలిసినవే గాంధీజీ హిందువులకు ప్రియతముడయిన నాయకుడు. అటువంటి నాయకుని ప్రాణాలకు హాని కలగడం మహా ముస్లింలు వాంఛించరు. బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ముస్లింలీగ్‌పార్టీ, గాంధీజీని విడుదల చేయాలనే తీర్మానాన్ని బలపరచడానికి కారణం ఇదే. గాంధీజీ ప్రాణాలను కాపాడడం చాల అవసరం అని చాలామంది లీగుసభ్యులు ప్రకటించారు. దీనంతటికీ కారణం ఏమంటే - గాంధీగారితో ఎలాంటి విభేదాలున్నప్పటికీ, ఆయన గొప్పతనాన్ని ఎవరూ కాదనలేరు."

ముందుగా ముస్లింలు స్వయం నిర్ణయ హక్కును ఇచ్చేవారితో రాజీ కుదుర్చుకోతుండావే, బ్రిటిషు ప్రభుత్వాన్నెదుర్కోడానికి ఒక ఉద్యమాన్ని గురించి తలపెట్టటం తప్పు అని లీగు పత్రికలు మళ్ళీ ఒకసారి చెబుతున్నాయి. కాని, ఇప్పుడా విషయం గురించి వాదోపవాదాలు పెట్టుకోవడం ఎంతమాత్రం పనికిరాదనే విషయాన్ని కూడా ఈ పత్రికలు గుర్తించాయి.

లీగుతో ఒప్పందలకు ప్రయత్నాలు జరుగుతాయని గాంధీగారు తాను అరెస్టు కాకపూర్వం రాజాజీతో చెప్పారనీ, ఆతరువాత లీగు-కాంగ్రెసు ఒడంబడిక కుదర్చాలనే ఉద్దేశంతో రాజాజీ గాంధీగారిని కలుసుకోబోతే, వైస్రాయి కలుసుకోనివ్వలేదనీ "ఖిలాఫత్" పత్రిక ప్రకటించింది.

కర్తవ్యం

అయితే యిప్పుడు కర్తవ్యం యేమిటి? హిందూ ముస్లిం ఒడంబడికకోసం కృషి చేయాలంటున్నాయి ముస్లిం పత్రికలు. కాంగ్రెసు, హిందువులు ఈ పని చేయాలని వాటి అభిప్రాయం. లాహోరు లీగు పత్రిక ఇలా రాస్తూంది:

"గత ఆరు మాసాలలో జరిగిన అల్లరులకు తాను బాధ్యుణ్ణికానని గాంధీగారు చెబుతున్నారు. అంటే - ఆగస్టు తరువాత జరిగినదంతా గాంధీగారి దృష్టిలో మంచిది కాదన్నమాట. ఈ దృక్పథాన్నే కాంగ్రెసంతా అవలంబించి, శాసనోల్లంఘన ఉద్యమాన్ని విరమించుకొని, ముస్లిం లీగుతోను, బ్రిటనుతోను రాజీ కుదుర్చుకొని దేశంలో శాంతిని స్థాపించినట్లయితే, బ్రిటను సహాయంతో సంయుక్త భారత దేశం జపాను ప్రమాదాన్ని ఎదుర్కోని నిలవగలదు."

కాని జైలు గోడలమధ్య బంధింపబడి ఉన్న కాంగ్రెసు శాసనోల్లంఘన తీర్మానాన్ని ఎలా ఉపసంహరించగలదు? గాంధీగారు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులను కలుసుకోడానికయినా వైస్రాయి అనుమతి ఇవ్వడంలేదే; ఈ విషయమై లాహోరు పత్రిక ఏమీ చెప్పడంలేదు.

ఈ విషయంలో "అంజామ్" ఒకదారి చూపుతూంది. "ఉపవాస కాలంలోనే గాంధీగారి మిత్రులు వారిని కలుసుకోవాలి. ఈ విషయంలో రాజాజీ, తేజ్ బహుదూర్‌సప్రూ ముఖ్యంగా పేర్కొనవలసినవారు. జిన్నాగారుకూడా గాంధీని కలుసుకోవాలని మా అభిప్రాయం. గాంధీగారి క్షేమంకోసం, దేశభవిష్యత్తుకోసం ఇది అవసరం. గాంధీజీ మహాధైర్యశాలి, సత్యవాది. లోగడచేసిన పొరపాటును అలాంటాయనే దిద్దుకొనకపోతే, దేశానికి చాల నష్టం కలుగుతుంది."

ఇక గాంధీగారిని బేషరతుగా విడుదలచేయడం గురించి ముస్లిం పత్రికల అభిప్రాయం క్లుప్తంగా చెప్పాలంటే ఇలావుంది:

గాంధీగారిని విడుదలచేస్తే చాల బాగుంటుంది. కాంగ్రెసు లీగు ఐక్యతకోసం సంభాషణలు ప్రారంభం కాగలవు. గాంధీజీ కేదయినా ప్రమాదం వస్తే దేశానికి చాలనష్టం. అయినప్పటికీ ఇది హిందువులకూ ప్రభుత్వానికీ సంబంధించిన విషయం. ముస్లింలు చేయగలదంతా ఏమిటంటే - గాంధీజీకి ఏలాంటికీడు కలుగకుండాఉండుగాక అని ఆశించడం.

మితవాద అభిప్రాయం

ఇక ముస్లింలీగులో మితవాద అభిప్రాయం ఎలా వుందోచూద్దాం. "ఇన్‌కిలాబ్" అనేపత్రిక (లాహోర్) ఇలా అంటూంది:

"'నన్ను అరెస్టుచేశారు. రాజాజీ నన్ను చూడనివ్వకుండా చేశారు. హిందూ-ముస్లిం ఒడంబడిక కోసం నే నెంతో తహతహలాడుతున్నా, జిన్నాగారితో మాట్లాడడానికయినా అవకాశం ఇచ్చారుకారు. జాతీయైక్యత కోసం కృషిచేయడానికి నాకు సదుపాయాలు కలిగించండి. లేకపోతే చచ్చేదాకా ఉపవాసం ఉంటాను,' అని గాంధీగారన్నట్లయితే దేశమంతా అతనికి అండగా నిలిచి వుండేది; విధిలేక వైస్రాయి వారిని విడుదల చేసి వుండేవారు. కాని, గాంధీగారికి ఒడంబడికలో విశ్వాసంలేదు; వారి కలాంటి విశ్వాసం వుండిన రోజులు పోయాయి. 'అధికారం అంతా కాంగ్రెసు కివ్వండి. ఆతరువాత ఐకమత్యం దానంతటదేవస్తుంది' అని గాంధీగారి ఇప్పటి ధోరణి. అంటే-ముస్లింలీగుని, ఇతర సంస్థల్ని కాంగ్రెసు అణచివేస్తున్నదన్న మాట."

ఇలాంటి మాటలు ఎవరికయినా వళ్లు మండిస్తాయి. గత ఆగస్టునాటికి ఇప్పటికి పరిస్థితులు ఎంతో మారిపోయాయి. గాంధీజీ హిందూ - ముస్లిం ఐక్యతకోసం ఆతుర పడుతున్నాడని వారి ఉత్తరాల్లో సందేహానికితావులేని నిదర్శనాలు ఉన్నాయికదా! రాజాజీని చూడ నివ్వకపోయారే అనేదే కదా గాంధీగారు ప్రభుత్వం మీదమోపిన ఒక ముఖ్యమైననేరం; కాంగ్రెసు-లీగు ఒడంబడిక కోసమేకదా రాజాజీ గాంధీజీని కలుసుకోవాలనికోరాడు; నిజంచెప్పాలంటే, ఏ కారణాలతో గాంధీజీ ఉపవాసం ప్రారంభించి వుండాలి అని "ఇన్‌కిలాబ్" పత్రిక కోరుతూ వుందో, సరిగ్గా అదే కారణాలతో గాంధీజీ ఈ ఉపవాసం ప్రారంభించా డనడానికి సందేహంలేదు. ఇంత జరిగినప్పటికీ అన్నదమ్ముల మధ్య ఇ.కా అపోహలు. దురభిప్రాయాలు దట్టమయిన గోడల్లాగ నిలచివున్నాయి. క్షణక్షణం మారిపోతూన్న రాజకీయ రంగంలో, ఏనాడో అంకురించిన భావాలనే ఈనాడు కూడా పట్టుకొని ప్రాకులాడా లనుకొంటున్నారు కొందరు.

అవసరం

ముస్లింలీగు దేశభక్తులలో తీవ్రమయిన రాజకీయ పరిదారం చాల అవసరమన్న విషయం స్పష్టం. ముస్లిం ప్రజలకు స్వయం నిర్ణయ హక్కు - అంటే ఈనాడు గాంధీజీ, తదితర కాంగ్రెసునాయకుల విడుదలకోసం కృషి చేయడంకన్నా ఉత్తమమైన మార్గం లేదనే సత్యాన్ని వారు గుర్తించేలా చేయాలి. ఏదో దయతలచికాదు ఈ కృషిచేయడం; ఈ కృషి ద్వారానే జాతియైక్యత సాధ్యమనే నమ్మకంతో పనిచేసేలా చేయాలి.

ఈ విధంగా మనం పనిచేసి ఫలితం పొందగలిగితేనే ఈ నిరంకుశ ప్రభుత్వం రోజురోజుకి మన నెత్తిని రుద్దుతూన్న విషమ సమస్యలకు బలి అయి బాధలు పడవలసిన దుర్గతి తప్పగలదు.

— 'పీపుల్సువార్' నుండి.

ఒక లీగు నాయకుని వైఖరి

బెంగాల్‌లోని బక్సంపూర్ మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు, అక్కడి లీగునాయకుడు అయిన అబ్దుల్ గనీగారు జిన్నాగారికి ఈ దిగువ జాబువ్రాశారు:

"గాంధీగారు 21 రోజులు ఉపవాస దీక్షపూనారు. కాంగ్రెసు, లీగు, ఇతరరాజకీయ పక్షాలు, ఇప్పటి రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించుటకు కృషిచేయడానికి ఇదొక చరిత్రాత్మకమైన తరుణం.

వారిని విడుదల చేయవలసిందని ప్రభుత్వంమీద ఒత్తిడి తేవడం అత్యవసరమని మానమ్మకము. వారిని విడుదలచేస్తే వివిధరాజకీయ పక్షాలన్నీ కలిసి కృషిచేసి ప్రతిష్టంభనను తొలగించవచ్చు."

సోవియట్ సేనల బలానికి మూలకారణ మేమిటి?

రెడ్ ఆర్మీ 25 వ వార్షికోత్సవ సందర్భాన అనేక అభినందనాలు ప్రశంసలు సోవియట్ అందుకొన్నది. సోవియటు విధానాన్ని మొదటినుండి అర్థం చేసికొన్న అభివృద్ధికర శక్తుల ప్రశంసలనలా వుంచుదాం. ఆయా సామ్రాజ్య పరిపాలకవర్గ నాయకుల ప్రశంసల వైఖరి చూద్దాం.

స్టాలిన్‌గ్రాడ్ వీర గౌరవ చిహ్నంగా ఖడ్గాన్ని ప్రసాదించుతూ చక్రవర్తి ఇలా అన్నాడు: "సోవియట్ తన అమోఘ విజయాలతో, చరిత్రలో నూతన అధ్యాయాలను వ్రాయ ప్రారంభించింది." ఈడెన్ — "నాయకత్వంలో, ఎత్తుగడలలో, పోరాటంలో హిట్లరును తలదన్నారు," అని ప్రశంసించాడు అట్లీ, "సోవియటు మిలిటరీ నాయకులు, సామాన్య సైనికులకు విద్య గరపవలసిన అవశ్యకతను మొదటనే గ్రహించటం సంతసించదగినది. పూర్తి చొరవగల, ఆలోచనాశక్తిగల, సైనికులను తయారుచేశారు." జనరల్ మెకార్థర్, "ప్రపంచ మింతవరకు కని విని యెరుగని బ్రహ్మాండమైన యుద్ధకృషి చేయడంవల్లనే రెడ్‌ఆర్మీ ఇంతటి విజయాలను సాధించుతూంది." ఇలాంటి ప్రశంసలతో పాటు, సోవియటుకు సహాయంగా రెండవరంగాన్ని తెరవకుండా వుండటాన్ని సమర్థించుకొన్నవారూ వున్నారు. అలాంటివారిలో "సోషలిస్టు" క్రిప్సు కూడ చేరటం, క్రిప్సు ఎంతవరకు పతనం చెందాడో తెలియజేస్తుంది. క్రిప్సు ఇలా అన్నాడు: "రష్యాకు వెళ్ళే సముద్రమార్గాన్ని కాపాడుకొని వుండుటలో బ్రిటిషు నౌకలు పొందిన విజయాలను తరచుగా సోవియటు అర్థంచేసికొనలేదు. సోవియటుకు ఇలాంటి సమస్యలు లేవు." ఇలా చర్చిల్ ఇదివరలో రష్యాను "భూచర జంతువూ," తాము "జలచర జంతువుల"మనీ అన్నమాటకే, క్రిప్సు తాళంవేశాడు, కాని సత్వరం రెండవ రంగాన్ని తెరవవలసిన ఆవశ్యకతను తెలియ చెప్పలేదు.

ఇక, సామ్రాజ్యవాదుల రెడ్‌ఆర్మీ ప్రశంసలలో, ఒకరు స్టాలిన్ ప్రతిభయనీ, మరొకరు అమోఘ యుద్ధకృషియనీ, ఇంకొకరు సామాన్య సైనికులకిచ్చిన శిక్షణ యనీ, వేర్వేరుగా రెడార్మీలోని సుగుణాలు చూడగలిగారేగాని, అసలు రెడ్‌ఆర్మీ ఇంతటి విజయాలు సాధించడానికి మూలకారణాలను తెలియ చెప్పడంలేదు. కొంతవరకు లండన్ టైమ్సు పత్రిక అంగీకరించినట్లు, "రెడ్‌ఆర్మీ అభేద్యంగా నడవడానికి కారణం, సోవియటు ప్రజలు తాము నెలకొల్పి కొనసాగించుతున్న మహాపరిశోధనలో (సోషలిస్టు పద్ధతి) చూపుతూన్న గాఢవిశ్వాసమే.... ఈ 25ఏండ్లలోను రెడ్‌ఆర్మీ ప్రజలతో సంబంధాన్ని ఎపుడూవిడచిపెట్టలేదు. ప్రజా జీవితంనుండి బలాన్ని తీసికొనకుండా యుండి యుండలేదు." సోవియటు వార్‌న్యూస్ చెప్పినట్లు "రెడ్‌ఆర్మీ బలం ఎందులోవుందో, జర్మన్ దోపిడిగాండ్రకు ఇంకా అర్థం కావడంలేదు సోవియటు ప్రజతోటి సన్నిహిత సంబంధమూ, తాము రక్షించు సోవియటు భూమిపై తమకుగల గాఢానురాగమూ - ఇవే రెడ్‌ఆర్మీకి బలాన్ని ఇస్తున్నాయి." రెడ్‌ఆర్మీ బలానికి మూలకారణం ఏమిటో గత సంవత్సరం ఫిబ్రవరి 23 వ కామ్రేడ్ స్టాలిన్ తన ఉపన్యాసంలో ఇలా చెప్పాడు.

"రెడ్‌ఆర్మీ దురాక్రమణకోసం యుద్ధం చేయడంలేదు, సామ్రాజ్యవాద యుద్ధాన్ని చేయడంలేదు. పైపెచ్చు అది, దేశభక్తితోగూడిన యుద్ధాన్ని, స్వాతంత్ర్య యుద్ధాన్ని, న్యాయ యుద్ధాన్ని చేస్తోంది. ఇందులోనే ప్రప్రథమంగా, రెడ్‌ఆర్మీ బలముంది."

కిరసనాయిలు పంపకంలో కమ్యూనిస్టుల కృషి

కిరసనాయిలు కరువు తీవ్రంగా వున్న ప్రదేశాల్లో రేపల్లె తాలూకా ఒకటి. ఇక్కడ మూడు గ్రామాలలో యువకులు కృషిచేసి 1040 కుటుంబాలకు కిరోసిన్ పంచిపెట్టారు. పొన్నపల్లిలో ఇంటింటికి తిరిగి, ప్రతి కుటుంబానికి ఎంత అవసరమో కనుక్కొని ఆప్రకారం 500 కుటుంబాలకు కిరోసిన్ పంచారు. ఈ విధంగానే ఇతర గ్రామాలలోకూడా. ప్రజలు ఈ కృషికి ఎంతో కృతజ్ఞత తెలుపుతున్నారు. వర్తకులు కొన్నిచోట్ల ఈ కృషిని మెచ్చుకొంటున్నారు, కాని ఎక్కువమంది ఇష్టంలేకపోయినా విధిలేక డబ్బాలన్నీ పంపకానికిచ్చేస్తున్నారు.

ఆలూలేదు చూలూలేదు, అపుడే యుద్ధానంతర సమస్యలు!

రెండవ రంగమే తక్షణ సమస్య

రెడ్ ఆర్మీ 25 వ వార్షికోత్సవ సందర్భంలో కామ్రేడ్ స్టాలిన్, గతమూడు నెలల విజయాలను సింహావలోకనం గావించాడు. "రెడ్ ఆర్మీ, 900 మైళ్ల రంగంలో ముందుకు పోతున్నది. 3 నెలలో 300 మైళ్లు ముందుకు పోయింది. 112 జర్మను డివిజన్లను నాశనం చేసింది. 7 లక్షలకు పైగా జర్మనులు హతమయ్యారు. 3 లక్షల మంది ఖైదీలయ్యారు. ఇదే కాలంలో, 7 వేల టాంకులను, 4 వేల విమానాలను, 17 వేల తుపాకులను జర్మనీ పోగొట్టుకొంది.

యుద్ధప్రారంభం నుండి, రెడ్ ఆర్మీ, 90 లక్షల జర్మన్లను నష్టపరచింది. ఇందులో 40 లక్షలమంది చావనేచచ్చారు. రుమేనియా, హంగేరీ, ఇటలీసైన్యాలు పూర్తిగా తుడిచిపెట్ట బడ్డాయి."

కాలం మన కనుకూలంగా వుంది

ఇలాంటి విజయాలను సంపాదించడానికి కారణమేమిటి? కామ్రేడ్ స్టాలిన్ తన "ఆర్డర్ ఆఫ్‌దిడే" (రెడ్ ఆర్మీకిచ్చిన ఉత్తర్వు)లో ఇలాతెలియ జేశాడు. "హిట్లరు ప్రథమంలో, ఆయుధాలలోను మనుష్యబలంలోను ఆధిక్యత సంపాదించగల్గాడు. యూరప్‌నంతా సమీకరించుట వల్ల ఇది సంభవించింది. కాని ఇపుడు పరిస్థితులు మారిపోయాయి అన్నిరంగాలలో, ఆయుధబలంలోను మానవ బలంలోను, సోవియటుదె ఇపుడు పైచేయి. టాంకులలో, విమానాలలో, ఫిరంగులలో, సైనికులతో బ్రహ్మాండ నష్టాలకు శత్రువు గురి అయ్యాడు. జర్మనీ బలహీనపడుతోంది

మరోపక్క రెడ్ ఆర్మీ బలపడుతోంది. సోవియటు ఆయుధ పరికరోత్పత్తి అధికమవుతోంది. జర్మన్లు తమ నష్టాన్ని పూడ్చుకో ప్రయత్నించుతారు. కాని దానికి కొంతకాలం పడుతుంది.

ఫాసిస్టులకు వ్యతిరేకంగాను, సోవియటుకు అనుకూలంగాను కాలం పనిచేస్తోంది."


ఆ విధంగా హిట్లరు తిరిగి కోలుకోలేనంత దెబ్బ తిన్నాడు. హిట్లరు తొత్తులైన ఇటలీ హంగేరి రుమేనియా సైన్యాలుకూడాతుడిచిపెట్టకుపోయాయి. సోవియటు యూనియన్ నుండి శత్రువులను తుడిచిపెట్టడమేగాక ఆక్రమిత యూరపులోని ప్రజలకు విముక్తికి ప్రపంచ స్వాతంత్ర్యానికి పునాది యేర్పడింది ఇపుడున్న కాలాన్ని సద్వినియోగం చేసికొంటే ఆ పునాదిపై మరో నూతన ప్రపంచం నిర్మించవచ్చు. "సోవియట్ భూమిని శత్రువులనుండి విముక్తి చేయుట మాత్రమేగాదు రెడ్ఆర్మీ ఆశయం. శత్రువు సోవియట్ హద్దు దాటి బయటపడగూడదు" అన్న స్టాలిన్ ఆజ్ఞను నెరవేర్చుతున్న రెడ్ ఆర్మీ ఈవారంలో పొందిన విజయాలేమిటి?

యుద్ధక్రమం

నల్ల సముద్రతీరాన కాకసస్‌లో శత్రుశేషాన్ని తుదముట్టించుతూ రెడ్ ఆర్మీ ముందుకు సాగుతోంది. డానెట్సు ప్రాంతంలో శత్రువు ఎదురు దాడులు ప్రారంభించాడు. రోస్టావ్‌కు పశ్చిమంగా జర్మను సైన్యాలు అధికంగా చుట్టుముట్టడింపబడి హతమయ్యే అవకాశమున్నది కనుకనే, హిట్లరు తన అంతిమ ప్రయత్నాలను చేస్తున్నాడు. అజోవ్ సముద్రానికి క్రాస్నోయార్మిస్క్‌కు మధ్యనున్న 60 మైళ్ళ ఖాళీగుండా తప్పించుకోడానికిగాను, ఆ ప్రదేశాన్ని అతి తీవ్రమైన ఎదురుదాడులతో హిట్లరు కాపాడ ప్రయత్నించుతున్నాడు. టాంకు యుద్ధాలు సాగుతున్నాయి. క్రామటోర్‌స్కాయాను పట్టుకొన్నామని జర్మన్లు చెబుతున్నారు క్రామటోర్‌స్కయాలో వీధి పోరాటాలు సాగుతున్నట్లు మాస్కో వార్త. మొత్తంమీద ఈ వారంలో, పశ్చిమ డానెట్సులో శత్రువుల ఎదురుదాడి తీవ్రమయింది రష్యన్లు అనేక ఎదురు దాడులను తిప్పికొట్టేశారు. రోస్టావ్‌కు, మారియుపోల్ మధ్యనున్న మ్యూస్ నదీతీరాన కొన్ని స్థానాలు చేజిక్కించుకొన్నారు. ఓరియల్ రంగంలోకూడ తీవ్రమైన ఎదురుదాడులు సాగుతూనే వున్నాయి. అయినా ఓరియల్‌ను సోవియటు సైన్యాలు క్రమ్ముకొంటున్నాయి. ఖార్కోవ్‌కు 100 మైళ్ళు వాయువ్యంగా వున్న సూమీ రెడ్ ఆర్మీ వశమయింది. లీసర్ పెట్రోవ్‌స్కాకు ఇంకా 25 మైళ్ళలోనే రెడ్ఆర్మీ యున్నట్లు, స్టాక్‌హోం వార్త. యుక్రెయిన్‌లో సాగించుతున్న ఈ పురోగమనంలో, ఖార్కోవ్‌కు పశ్చిమాన మరి రెండు ముఖ్య పట్టణాలను పట్టుకొన్నట్లు ఆఖరి వార్త.

జర్మనీ అప్పటప్పటా ఎదురుదాడులు సాగించుతూ ప్రతిఘటించ ప్రయత్నించుచున్నమాట నిజమే. కాని ఇది సోవియటు ధాటిని ఆపజాలదు. జర్మను నాయకుల ధోరణి ఎలా వుందో చూడండి. జనరల్ డీట్‌మీర్ రష్యను విజయాలకు కారణం "హఠాత్తుగా సోవియటు దెబ్బ కొట్టడం" అని అంటూ, ఆదిమరల సంభవించదంటూ కూతలు కూస్తున్నాడు. పైగా "రష్యన్ సైనికుల ఆధిక్యత" వారి విజయాలకు కారణం కాదంటున్నాడు. గోరింగ్‌లాగానే, డీట్‌మీర్‌కూడ ఫిన్నిష్ యుద్ధాన్ని గురించి అభూతకల్పనలతో జర్మన్ ప్రజలను ప్రపంచాన్ని వంచింపచూస్తున్నాడు. "ఫిన్లండు యుద్ధంలో రష్యన్లు తమ అత్యుత్తమ ఆయుధాలను దాచివుంచినట్లు తోస్తుంది" అని అంటున్నాడు ఫిన్లండులో జర్మన్ సైనికుల సహాయంతో, యూరప్‌లోకల్లా ముఖ్యమైన "మానరహీం" శ్రేణి గట్టబడిందనీ, ఎన్నడూ ఎరుగనంత చలికాలంలో, తమ ఆయుధ బలంవల్ల, చాతుర్యంవల్ల, శౌర్యంవల్లనే, ఎన్నో త్యాగాలు గావించి రెడ్ఆర్మీ విజయం పొందినదన్న సంగతిని కప్పిపుచ్చుతున్నాడు.

నాజీపార్టీ పుట్టినరోజున, హిట్లర్, తాను రష్యా యుద్ధరంగంలో వుండడంవల్ల ప్రజల ముఖం చూడలేక పోయానన్నాడు. హిట్లర్ నోటివెంట ఈనాడు అపశృతులే ఎక్కువ వస్తున్నాయి. "ఎట్టి పరిస్థితులలోను లొంగిపోకుండుటే నాజీ పార్టీ దృఢ నిశ్చయం" అన్నాడు. 10 రెట్ల హింసతో, తమ కృషిని నాశనం గావించేవారిని నిర్దాక్షిణ్యంగా హతమారుస్తానన్నాడు. నాజీ జర్మనీలోనే ప్రజల విధ్వంసక కార్యాలు రోజురోజూ ఎలా వృద్ధి అవుతున్నాయో దీనినిబట్టే తెలుస్తుంది. జర్మను అపజయాలతో భయపెట్టి మరింత యుద్ధకృషిని పెంపొందింపజేసే హిట్లర్ యత్నాలు సాగవు. సోవియటు విజయాలు, ఆక్రమిత ప్రజల ద్వేషాగ్నిని, విధ్వంసక కార్యరూపంలోకి పెట్టించుతున్నాయి. రోస్టావ్, ఖార్కోవ్‌లలో వారు కన్న కలలు పగటి కలలు ఆయాయి.



1936 లో న్యూరెంబర్గులో మాట్లాడుతూ రష్యా వశమయితే, "డానెట్సులోని బొగ్గు-ఇనుము సంపద అనే మహాసముద్రంలో ఓలలాడవచ్చు." అని హిట్లరన్నాడు. అందుచేతనే రోస్టావ్ పడిపోగానే, కనీకొద్దీ వేలకొలది రష్యన్లు బంధింపబడ్డ జైలుకు జర్మన్లు నిప్పంటించి పోయారు. తమకు వలసదేశంగానున్న ఆక్రమిత సోవియటుకు ఖార్కోవ్‌ను రాజధాని నగరంగా జర్మన్లు చేయదలచుకొన్నారట. ఈవిషయం "న్యూస్ క్రానికల్" రష్యావిలేఖరి పాల్‌వింటర్టన్ వ్రాస్తున్నాడు. అందుచేతనే, ఖార్కోవ్‌ను వదులుతూగూడా ఎలాంటి ఘోరదురంతాలు గావించారో, గత 18 నెలలలో ఎన్నిదారుణ కృత్యాలు గావించారో, ఖార్కోవ్‌ను ఇప్పుడు చూచిన పాల్‌వింటర్‌టన్ వ్రాస్తున్నాడు.

రెండవ రంగం

సోవియటు విజయాల మీదఅనేక రకాల చర్చలు సాగుతున్నాయి. నాజీల వినాశనానికి, రెండవరంగపు ఆవశ్యకతను, సోవియటు విజయాల మత్తులో మరచిపోరాదు అందుకే కామ్రేడ్ స్టాలిన్ తన 'ఆర్డర్ ఆఫ్ ది డే' లోను, బ్రిటిషు ప్రజల కిచ్చిన సందేశంలోను రెండవరంగం ఆవశ్యకతను తెలియజేశాడు. కామ్రేడ్ స్టాలిన్ ఇలా అన్నాడు, "యూరప్‌లో రెండవరంగం లేకపోవడంవల్ల యుద్ధ భారాన్నంతా రెడ్ఆర్మీయే భరించుతోంది." ఇంకా ఇలా అన్నాడు.

"జర్మను సైన్యం తుదముట్టిందని భావించడం వెర్రితనం. ఇంకా దానికి బలం వుంది. శత్రుబలాన్ని తక్కువ అంచనా వేయవద్దు. మన బలాన్ని ఎక్కువ అంచనా వేయవద్దు. మన సరిహద్దులనుండి శత్రువులను తరమడమే సరిపోదు. వారిని హతమార్చాల్సిన కర్తవ్యం రెడ్ఆర్మీది."

"మనం యుక్రెయినుకు విముక్తి గల్గించుతున్నాము. అంతటితో మన కర్తవ్యం పూర్తికాలేదు. ఇంకా బాల్టిక్ దేశాలను, బైలోరష్యాను, క్రిమియాను దాస్యంనుండి తప్పించాలి. ఇంకా శత్రువుపైన తుది దెబ్బ కొట్టవలసి యుంది."

ఇలాగే మెస్కీకూడ హెచ్చరించాడు. సోవియటు, విజయాలను పొందుతున్నదంటే, ఎంత ప్రాణనష్టంతో పొందుతున్నదో చూడమన్నాడు. కాసబ్లాంకా నిర్ణయాలను (రెండవ రంగం తెరవడం) వెంటనే అమలు పరచమని కోరాడు. రెండవ రంగం ప్రారంభించితే ఇంత మానవబలి అవసరం లేదన్నాడు. శత్రువుకువ్యవధి ఇవ్వకుండా, సకాలంలో సరియైన మార్గంలో, అత్యధిక బలం కలిగిన మిత్రరాజ్యాల శక్తులను ఉపయోగించండని కోరాడు.

ట్యునీషియా అయిన తర్వాత రెండవరంగం అని రూజ్‌వెల్టు అన్నాడు. కాని ఇక్కడ జరిగేదేమిటి వృత్త కాలవిలంబనం. కాసెరిన్, మిత్రమండలి స్వాధీనమయింది రోమెల్ ఇదివరకు ఎక్కడినుండి దాడి సాగించాడో ఆ ప్రాంతానికే తిరోగమించుచున్నాడు. ఇంత వరకు సంతసించదగినదే. కాని, రోమెల్‌ను పూర్తిగా తుడిచిపెట్టే యుద్ధం ఇంకా ప్రారంభం కాలేదు. అమెరికన్లు తిన్నదెబ్బ, ఇప్పుడు అదే గుడుగుడుకుచాలు. కాలవిలంబనం తప్పమరేమీ లేదు. గతవారం టైమ్సు పత్రిక చెప్పినట్లు "కాలం వృథా అయింది." స్టాలిన్ ఈనాడు హెచ్చరించేది "కాలం హిట్లరుకువ్యతిరేకంగావుంది"అని. దానినిపుపయోగించుకోవడమే మనవిధి. కాని దీనికడ్డుపడేది ఎవరు?

కంటక మెవరు?

బ్రిటిషు ప్రభుత్వంలోవున్న అభివృద్ధి నిరోధకులే. బెవిరెడ్జి, రిపోర్టులోని సూచనలనంగీకరింప నిరాకరించిన వీరే - లండన్‌లో లెనిన్ విగ్రహాన్ని అవమానపరచే ఫేసిస్టువ్యక్తులను సహించినవీరే - గాంధీజీని విడుదలచేయ నిరాకరించి జాతీయ ప్రతిష్ఠంభనను పరిష్కరింపనివీరే - దీనికి కూడ అడ్డుతగుల్తున్నారు. యుద్ధానికి పూర్వం సోవియటుపై హిట్లరుని పురిగొల్పిన ఈ శక్తులే నేడు సోవియటు మహావిజయాలతో గుండెలదరి చస్తున్నారు.

"1917 నాటి కమ్యూనిజం ఇవాళ కమ్యూనిజం కాదని" ఆత్మసంతృప్తిపడే బీవర్ బ్రూకు (నిజానికి కమ్యూనిజంమారలేదు. ప్రజలగుప్పిటలో బంధింపబడి సామ్రాజ్యవాదులలో ఒకభాగం తనధోరణి మార్చుకొంది. అందులో బీవర్‌బ్రూక్ ఒకడు) రెండవరంగం కావాలని మొత్తుకుంటున్నాడు. అయినా అభివృద్ధి నిరోధక శక్తుల ధోరణిమారలేదు.

లార్డుసైమన్ రెండవరంగ నినాదం, చౌకరకపు పదజాలం అంటున్నాడు. నౌకా యుద్ధాలే రెండవ రంగం అంటున్నాడు. పైగా ఆఫ్రికాయుద్ధం వల్ల తాము జర్మను విమానబలాన్ని సగం ఇటువైపుకు లాగామని అబద్ధాలు ఆడుతున్నాడు. క్రిప్సుకూడ ఇదేధోరణిలో వంతపాడుతున్నాడు. అమెరికాలోని "న్యూయార్కు టైమ్సు" కూడ ఇదేపాటపాడుతోంది. "రెండవరంగం మిలటరీ సమస్య. అదివారికే వదిలివేయాలి...."అన్నది ఇంతేగాక సోవియటు వ్యతిరేక ధోరణులుకూడ తలయెత్తుతున్నాయి. ఇదే పత్రిక ఇలావ్రాసింది "రష్యన్లు తమకోసమే, తమఆశయాలకోసమే పోరాడుతున్నారు. ప్రస్తుత అవసరాలను చూస్తే, రష్యాతన అవసరాలను తాను చూచుకోగలదు - ఇదీ స్టాలిన్ ఉపన్యాససారాంశం" అంటూ పెడర్థాలుతీస్తోంది.

రెండవ రంగానికన్నా, యుద్ధానంతర సమస్యలకే ఈ అభివృద్ధి నిరోధక ముఠా ప్రాముఖ్యత ఇస్తోంది. లార్డ్ సైమన్ "యూరపులో అందరికన్నా మనపైనే యుద్ధానంతరం యూరపులో శాంతిని నెలకొల్పే భారం పడుతుంది."అన్నాడు శత్రువులను సంపూర్ణ నాశనం చేయడానికిబదులు, జనరల్ జీరోలాంటి అనుచరులను తమకు సంపాదించుకోవాలని అమెరికా యత్నం. అందుచేతనే సమ్నర్ వెల్సు "ఫిన్లండు యుద్ధంమానుతుందని ఆశించుతా"నని అంటున్నాడు ఇతర రాజ్యాలతో కలిసి యుద్ధానంతర ఆర్థిక సమస్యలు అమెరికా చర్చించుతుందని సమ్నరువెల్సు చెప్పాడు "వకం ఇదివరకు యుద్ధానికి తయారుగాలేదు ఇప్పుడైనా శాంతికి మనం తయారై వుండాలి." అంటూ బ్రిటిష్ పత్రిక ఒకటి దానిని సమర్థించుతూంది. ఈ విధంగా అత్యవసర సమస్యలను వదలి, యుద్ధానంతర వ్యవస్థ కోసం వీరింత తల బ్రద్దలు చేసికోవడం దేనికి? సోవియటు విజయాలనుచూచి ఈ అభివృద్ధి నిరోధక శక్తులు భయపడటమే. అప్పుడే పోలిష్ సరిహద్దుల సమస్యకూడ ముందుకు వచ్చింది. 1939 సెప్టెంబరు 1కి పూర్వపు సరిహద్దులే కావాలని పోలండు అంటోంది అంటే సోవియటు యుక్రెయిన్‌లో తాను పూర్వం కాజేసిందికూడా అలాగేవుండాలని దానికోర్కె. పోలిష్ రాయబారి స్టాలిన్‌తో మాట్లాడాడు.

ఈ విధంగా సోవియటు వ్యతిరేక భావాలను ప్రదర్శించే ముఠాను ప్రపంచ ప్రజాబలంతో నలిపి పారేయాలి. కాలవిలంబనం సహించకుండా రెండవ రంగానికి, భారత దేశ, ఆఫ్రికా, బర్మాల స్వాతంత్ర్యానికి బ్రిటిషు, అమెరికన్ ప్రజలు ఒత్తిడి చేయాలి.

అనాడే ప్రాక్ పశ్చిమ దిశలలో అక్షి రాజ్యాలను హతమార్చగల్గుతాం. 1-3-43.

—కామ్రేడ్ తుమ్మల వెంకటరామయ్య

Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE